సామాజిక, రాజకీయ పక్షపత్రిక

10 జనవరి 2018
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల



అమిత్ షా ఇంటర్వ్యూ




## 'తలాక్'కు తలాక్ చెప్పిన మోదీ ప్రభుత్వం



## మేడారం జాతరకు ఆహ్వానం

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:28 | సంచిక:04 | 10 జనవరి 2018


ఈ సంచికలో...


- స్వీయ సమర్థత లేని తెలుగు పాలకులు తప్పుకోవడం మేలు! ... 05
- ఘనంగా వాజ్‌పేయి జన్మదినోత్సవం ... 06
- కేసీఆర్ పాలనలో తెలంగాణకు గోసే ... 08
- తెలంగాణలోనూ అధికారమే లక్ష్యం ... 09
- గల్ఫ్ బాధితులను ఆదుకోవాలి! ... 10
- 'తలాక్'కు తలాక్ చెప్పిన మోదీ ప్రభుత్వం ... 11
- రాష్ట్రంలో నిరసన తెలిపే హక్కు లేదా..!? ... 15
- తెలుగు విశ్వవిద్యాలయాన్నీ పట్టించుకోండి! ... 16
- కులభూషణ్ జాధవ్ ఉదంతంలో ఓటమి పాకిస్థాన్‌దే ... 17
- మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించండి! ... 18
- వ్యక్తిని ఆత్మ జాతిని 'చితి' నడిపిస్తాయి! ... 20
- స్వామి వివేకానంద: భారత ఆధ్యాత్మిక ప్రతీక ... 21
- తర్కానికి అందని సంకుచిత విమర్శలు ... 22
- మోదీ విధానాలూ, కార్యక్రమాలే మా ప్రచారాంశం ... 23
- పాకిస్థాన్‌కు అమెరికా ఆర్థిక సహాయం నిలిపివేత ... 26
- రాజకీయ సంబరంగా మారిన ప్రపంచ తెలుగు మహాసభలు ... 27
- సైన్స్ కాంగ్రెస్ తరలింపు - కేసీఆర్ ప్రభుత్వ అసమర్థత ... 28
- దురుద్దేశపూరితంగా వర్సిటీ ఘర్షణలు ... 29
- నిరంతర విద్యుత్‌పై కేసీఆర్ కోతలు ... 30
- త్రిపురలో మార్క్సిస్టుల కథ కంచికేనా? ... 32
- నవ యువ భారత ఓటర్లకు స్వాగతం ... 33



మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా (ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in

janasandeshmag@gmail.com

Phone No :040 24650866



Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.


## సంపాదకీయం

# స్వీయ సమర్థత లేని తెలుగు పాలకులు తప్పుకోవడం మేలు!

తెలుగునాట సాగుతున్న పాలన ప్రజాస్వామ్య ప్రియులకు ఆందోళన కలిగిస్తున్నది. కోర్టులు ఆదేశిస్తేనే గాని ప్రజాపాలన సక్రమంగా సాగని పరిస్థితి నెలకొనడం ప్రజాస్వామ్యానికి మేలు కాదు. భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రకారం చట్టసభలు, కార్యనిర్వాహక వర్గము, న్యాయ వ్యవస్థ అనే మూడూ ప్రజాస్వామ్యానికి మూల స్థంభాలు కాగా రాజ్యాంగంలో ప్రత్యేకంగా పేర్కొనని (మీడియా) ప్రచార, ప్రసార సాధనాలు నాలుగో స్థంభం అని విజ్ఞులైన విశ్లేషకులు నిర్ధారించారు.

ప్రజాభిమతానికి అనుగుణంగా, ప్రగతి సాధనకు తగిన శాసనాలు రూపొందించడం చట్టసభల బాధ్యత. ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే చర్చలతో, పటిష్ట శాసనాలతో పాలనా వ్యవస్థను నిర్దేశించాల్సిన చట్టసభల తీరు తెన్నులే తొలుత నిరాశను కలిగిస్తున్నాయి. ఒక పార్టీ ఆశయాలను, లక్ష్యాలను ప్రజలకు వివరించి వారి ఆమోదం పొంది ఆ పార్టీ తరఫున ఐదు సంవత్సరాల కాలానికి ప్రజా ప్రతినిధిగా ఎన్నికై చట్టసభలోకి అడుగిడిన సభ్యులు అర్ధాంతరంగా పార్టీ మారి పోతున్నారు. ఈ పార్టీ ఫిరాయింపులపై చట్ట ప్రకారం చర్యలు గైకొనడంలో సభాపతుల సాచివేత ధోరణి ప్రజాస్వామిక నీతిని మసకబారుస్తున్నది. సత్వర న్యాయం కోసం సంబంధీకుల వినతి మేరకు ఇలాంటి విషయాల్లో కోర్టులు జోక్యం చేసుకోక తప్పడం లేదు.

చట్టసభలకు సోకిన ఈ అనైతిక, అలసత్వ జాడ్యం కార్యనిర్వాహక వ్యవస్థకూ వ్యాపించిన ఫలితం వివిధ పాలనా రంగాలను నిర్వీర్యం చేస్తున్నది.

నిరసన తెల్పడం ప్రజాస్వామిక హక్కు. ప్రభుత్వ తీరు తెన్నులకు నిరసన తెలిపే సభలను ప్రజలు నిర్వహించుకో దలచినప్పుడు శాంతి భద్రతలకు భంగం కలగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగానిది. కాని శాంతి భద్రతల పేరిట సభా నిర్వహణకే అనుమతి నిరాకరించడం, నిర్వాహకులు కోర్టులను ఆశ్రయించి అనుమతి తెచ్చుకోవడం పోలీసు వ్యవస్థ వైఫల్యాన్ని పట్టి చూపుతున్నది.

ప్రజారోగ్యానికి భద్రత కల్పించే బాధ్యత కలిగిన ప్రభుత్వ విధి నిర్వహణకు ఏర్పడినదే ప్రజారోగ్య వ్యవస్థ. ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్యులు ఇతర సిబ్బంది అంతా ఈ వ్యవస్థలో భాగమే. పసిబిడ్డలను యమదూతల్లా కొరికి తినే ఎలుకల, కుక్కల, పందుల విహార కేంద్రాలుగా, రోగుల పాలిట నరక కూపాలుగా సర్కారు దవాఖానాలు మారుతున్నాయని మీడియా గగ్గోలు పెట్టి, కోర్టులు చివాట్లు పెట్టేదాకా ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక రావడంలేదు.

చాపక్రింది నీరులా ప్రజల ఆరోగ్యాన్ని కుళ్ళబొడిచే నకిలీ, కల్తీ, మందులు, పాలు, పండ్లు వంటి ఆహారోత్పత్తులు తెలుగు మార్కెట్లను ముంచెత్తుతున్నా ప్రభుత్వ యంత్రాంగం కిమ్మనడం లేదు. పౌరులు ప్రజా ప్రయోజన వ్యాజ్యంతో కోర్టు తలుపులు తట్టడం, ప్రభుత్వ బాధ్యతా రాహిత్యాన్ని వేలెత్తి చూపుతూ న్యాయమూర్తులు మొట్టికాయలు వేయడం అలవాటై పోయింది. కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేయగల తెలుగు పాలకుల పాలనా వైఫల్యానికి అద్దం పట్టే తాజా సంఘటన ఈ సందర్భంగా ప్రస్తావించదగినది.

ప్రభుత్వ అవసరాల కోసం ప్రజల భూమిని తీసుకున్నప్పుడు భూమి యజమానులకు నష్టపరిహారం చెల్లించాలనే రాజ్యాంగ బాధ్యతను నెరవేర్చడంలో కూడా తెలుగు పాలకులు పదే పదే విఫలమవుతున్నారు. గత్యంతరం లేక బాధితులు న్యాయం కోసం కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం పట్ల తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను సైతం అమలు చేయనంతగా ప్రభుత్వ యంత్రాంగ చర్మం మందమెక్కిన తీరుకు ఇది నిలువెత్తు నిదర్శనం.

నైతికత, శాంతి భద్రతలు, ప్రజారోగ్యం, విద్య, వైద్యంతో పాటు భావప్రకటనా స్వేచ్ఛ వంటి ప్రాథమిక హక్కుల కోసం కూడా ప్రజలు కోర్టులను ఆశ్రయించాల్సి రావడం కార్యనిర్వాహక వర్గానికి నాయకత్వం వహిస్తున్న పాలకుల వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనం. ప్రజా పాలనలో స్వీయ సమర్థత లేని వారు పాలనా బాధ్యతల నుండి గౌరవంగా తప్పుకోవడం మేలు!

వర్తమానం

# ఘనంగా వాజ్‌పేయి జన్మదినోత్సవం

మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదినం పురస్కరించుకొని నిర్వహిస్తోన్న సువరిపాలన దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా బిజెపి శ్రేణులు ఘనంగా జరుపు కొన్నాయి. తెలంగాణలోనూ పార్టీ నేతలు, కార్యకర్తలు వాజ్‌పేయి జన్మదినం పురస్కరించు కొని అనేక కార్యక్రమాలు నిర్వహించారు. డిసెంబర్ 25న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో అటల్‌జీ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, బిజెపి ఢిల్లీ శాఖ అధ్యక్షుడు మనోజ్





డిసెంబర్ 25న రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో

తివారీ, బిజెపి తెలంగాణ శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా మోర్చా నేతలు, కార్యకర్తలు రక్తదానం చేశారు.

హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తన నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డితో పాటు అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. డిసెంబర్ 24న హైదరాబాద్‌లో బీజేవైఎం తెలంగాణ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు, నెహ్రూ కేంద్ర యువ సంఘటన్ వైస్ చైర్మన్ పేరాల శేఖర్ రావు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ మనోహర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, బీజేవైఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అభిజాత్ మిశ్రా, బిజేవైఎం జాతీయ నాయకులు మహిపాల్ రెడ్డి, తూటుపల్లి రవితో పాటు యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీజేవైఎం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు వినయ్ కుమార్ నేతృత్వంలో ఎల్బీ స్టేడియంలో క్రీడాపోటీలు నిర్వహించారు.

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. పలువురు స్వచ్ఛ భారత్‌లో పాల్గొంటే.. కొందరు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. క్రీడాపోటీలు, ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, మందుల పంపిణీ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టి తమ నాయకుడి పట్ల అభిమానాన్ని చాటుకున్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



రక్తదానం చేసిన బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి



వాజ్‌పేయి జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను సన్మానించిన బీజేవైఎం, పాల్గొన్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు, ఎన్.వై.కె వైస్‌చైర్మన్ పేరాల శేఖర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ మనోహర్ రెడ్డి, బీజేవైఎం నేతలు గుండగోని భరత్ గౌడ్, అభిజాత్ మిశ్రా, మహిపాల్ రెడ్డి, తూటుపల్లి రవి తదితరులు



ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. - దీన్‌దయాళ్జీ

# అటల్‌జీ జన్మదినం సందర్భంగా బిజెపి నేతల సేవా కార్యక్రమాలు



స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్


బిజేవైఎం హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఎల్బీస్టేడియంలో క్రీడాపోటీలు


కూకట్‌పల్లి శివానంద రీహాబిలిటేషన్ కేంద్రంలో


అనాథ పిల్లలతో వేడుకలు జరుపుకొన్న మహబూబ్ నగర్ బిజెపి నేతలు


బిజెపి రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం


ధర్మపురిలో బీజేవైఎం ఆధ్వర్యంలో


హుజూర్‌నగర్‌లో బిజెపి కార్యకర్తల వేడుకలు



నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం


కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో అన్నదానం నిర్వహించిన బిజెపి నాయకులు


తాండూరు నియోజకవర్గం యాలాల మండలంలో దుప్పట్ల పంపిణీ

వర్తమానం

# కేసీఆర్ పాలనలో తెలంగాణకు గోసే

ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ ప్రజలకు గోసే తప్ప ఏమీ మిగలడం లేదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్‌రావు నిప్పులు చెరిగారు. మూడున్నరేళ్ల పాలనలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ హామీలన్నీ నీటి మీద రాతలేనని విమర్శించారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో డిసెంబర్ 19న జరిగిన 'రైతు పంచాయితీ' కార్యక్రమంలో పాల్గొన్న మురళీధర్ రావు.. టీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నిజామాబాద్ ప్రాంతంలో ఎక్కడ చూసినా గుట్టలు కనిపించేవని, నేడు అవి తరిగిపోతున్నా గ్రామాలకు ఒక్క పైసా రావడం లేదని, గ్రామాలు అభివృద్ధి చెందడం లేదన్నారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల నుంచి లారీల్లో అక్రమంగా ఇసుక పట్టణాలకు తరలి పోతుందని, అడ్డుకున్న దళితులపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు.



తెలంగాణ వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వం మనదని ప్రజలు భావించారని, కానీ కాంట్రాక్టర్లందరూ ఆంధ్రోళ్లే ఉన్నారని, ఒక్కరూ తెలంగాణ వారు లేరన్నారు. నిజామాబాద్ ఎంపీగా సీఎం కూతురు కవిత, మరోపక్క సిరిసిల్ల ఎమ్మెల్యేగా కుమారుడు కేటీఆర్ ఉన్నా ఆ నియోజకవర్గాల్లో కూడా ఇప్పటి వరకు హామీ ఇచ్చిన విధంగా పేదలకు రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వలేదన్నారు. ఇప్పటికీ ఒక్కటి కూడా పూర్తి చేయలేదని, రెండున్నర లక్షల ఇళ్లు ఎలా కడతారని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టపగలు ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా రైతుల ఆత్మహత్యలు ఆగలేదన్నారు. రాష్ట్రంలో 3వేలకుపైగా ఆత్మహత్యలు జరిగినట్లు లెక్క ఉందన్నారు. బంగారు తెలంగాణ చేస్తామని చెబుతున్న కేసీఆర్ ఆత్మహత్యలను ఎందుకు ఆపలేక పోతున్నారని విమర్శించారు. కోటి ఎకరాలకు నీరిస్తామని ప్రకటనలతో ప్రచారం చేసుకుంటు న్నారే తప్ప ఇప్పటికీ గోదావరి నీళ్లు ఎక్కడికీ వచ్చినా దాఖలాలు లేవన్నారు. ఊరూరా పంచాయితీలు పెట్టి హామీల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.

కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు మాట్లాడుతూ... ప్రధాని మోదీ రైతు పక్షపాతి అని అన్నారు. గతంలో బకాయిలు బ్యాంకుల ద్వారా రైతులకు ఇప్పించారని తెలిపారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బిజెపి అన్ని వర్గాలకు అండగా ఉంటుందన్నారు.

బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బాజోజి భాస్కర్ మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో వరికి దోమపోటు వచ్చి వేలాది ఎకరాల్లో నష్టం జరిగినా టీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యెండల లక్ష్మీనారాయణ, ధర్మపురి అరవింద్, కోటపాటి నర్సింహనాయుడు, గోపాల్‌రెడ్డి, బద్దం లింగారెడ్డి, శ్రీనివాస్, సుఖేందర్, యాదగిరిబాబు, రాజరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బిజెపి శ్రేణులతో పాటు పెద్దఎత్తున రైతులు తరలివచ్చి బిజెపికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను మురళీధర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను సావధానంగా విన్న మురళీధర్ రావు అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

–జనసందేశ్ ప్రతినిధి

## బస్తీబాట పట్టిన మురళీధర్ రావు



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు డిసెంబర్ 24న హైదరాబాద్ లో 'బస్తీ బాట' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్బీ నగర్ నియోజకవర్గంలోని నందనవనం కాలనీ, ఇంద్రసేనా రెడ్డి నగర్, భూపేష్ గుప్తా నగర్, వాంబే కాలనీల్లో పర్యటించారు. బస్తీవాసులతో ముచ్చటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు వారికి అందడం లేదని తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మురళీధర్ రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చెప్తున్న విశ్వనగరం మాటలకే పరిమితమైందని, క్షేత్ర స్థాయికి వెళ్తే హైదరాబాద్ దుస్థితేంటో తెలుస్తుందని మండిపడ్డారు. హైదరాబాద్‌లో మురికివాడల పరిస్థితి దుర్భంగా ఉందని, ఇందులో నివసిస్తున్న 32 శాతం జనాభా కడుదయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతుందని వాపోయారు. టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నగరాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలేవీ తెలంగాణలో అమలుకావడం లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహా రెడ్డి, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.■



నేను, నా దేశం – ఈ రెంటిలో నా దేశమే నాకు ముఖ్యమైనది. – డా॥ బి.ఆర్.అంబేద్కర్

# తెలంగాణలోనూ అధికారమే లక్ష్యం

2019 ఎన్నికల్లో తెలంగాణలోనూ అధికారంలోకి రావడానికి అన్ని రకాల ప్రయత్నాలు కొనసాగిస్తామని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గీయ స్పష్టం చేశారు. ఇప్పటికే 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపిని రాష్ట్రంలో కూడా బలోపేతం చేస్తామని తేల్చి చెప్పారు. రెండు రోజుల తెలంగాణ పర్యటనలో విజయ్‌వర్గీయ జనవరి 2న శక్తికేంద్రాల సమావేశాల్లో, జనవరి 3న రాష్ట్ర కార్యాలయాల్లో జరిగిన వివిధ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయని తెలిపారు. ప్రజలు మోదీపై పూర్తి విశ్వాసాన్ని కలిగి ఉన్నందువల్లే వరుసగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో విజయాలు చేకూరుతున్నాయని స్పష్టం చేశారు.

కేంద్రంలో దీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశానికి ఎంతో ఉపయోగపడే జీఎస్టీని అమలు చేయలేకపోయిందని, ప్రధాని నరేంద్రమోదీ ఎంతో ధైర్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. నోట్ల రద్దు, జీఎస్టీ లాంటి ప్రధాని మోదీ సంస్కరణల ఫలితంగా దేశ ఆర్థికాభివృద్ధి పరుగులు తీస్తుందని ఆసియా బ్యాంకు, వరల్డ్ బ్యాంకు లాంటి సంస్థలే చెప్పాయని గుర్తు చేశారు.

ముస్లిం మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్న ట్రిపుల్ తలాక్ రద్దు సాహసోపేతమైన నిర్ణయం అని, దీనివల్ల 8 కోట్ల మంది ముస్లిం మహిళలు ప్రయోజనం పొందుతారని తెలిపారు. హజ్ యాత్రకు మహిళలు ఒంటరిగానూ వెళ్లే అవకాశాన్ని ప్రధాని కల్పించారని, ఇప్పటికే 1500 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారని కైలాష్ విజయ్‌వర్గీయ అన్నారు.

ఉగ్రవాదానికి మద్దతిస్తోన్న పాకిస్థాన్‌కు సాయం చేసి అమెరికా మోసానికి గురైందని ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పడాన్ని శుభపరిణామంగా అభివర్ణించారు. ఉగ్రవాదంపై పోరు కోసం పాకిస్థాన్‌కు అమెరికా 33 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం చేసిందని, దీనివల్ల ఆ దేశం తీవ్రవాద వ్యతిరేక చర్యలు తీసుకోకపోగా మద్దతు కొనసాగిస్తున్నారని విమర్శించారు. మూడున్నర సంవత్సరాల ప్రధాని మోదీ పాలనలో అవినీతిరహిత, పారదర్శక పాలన కొనసాగుతుందని, దేశాభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని, ప్రజలు బిజెపికి మద్ధతు ఇస్తున్నారని విజయ్‌వర్గీయ అన్నారు.



ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, శాసనసభా పక్షనేత జి.కిషన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, డా॥ జి.మనోహర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జాజుల గౌరి, మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు కృష్ణసాగర్ రావు, ఎన్.వి.సుభాష్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బిక్కునాథ్ నాయక్, మీడియా కమిటీ కన్వీనర్ సుధాకర్ శర్మ, దాసరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి



కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లో హిందూ స్మశాన వాటికకు కేటాయించిన స్థలంలో చేపడుతోన్న రోడ్డు నిర్మాణాన్ని నిలిపివేయాలని బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ధర్నా, పాల్గొన్న జిల్లా కార్యదర్శి బలరామరాజు, నాయకులు షేక్ షాజహాన్, శిల్పారెడ్డి, ప్రీతం రెడ్డి, సందీప్ మిశ్ర, హిమవంత్ తదితరులు

వర్తమానం

# గల్ఫ్ బాధితులను ఆదుకోవాలి!



గల్ఫ్ బాధితుల కష్టాలను తీర్చడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. గల్ఫ్ బాధితులను ఆదుకునేందు కు కేసీఆర్ ప్రభుత్వం ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడం దారుణమని వ్యాఖ్యానించారు. జనవరి 2న గల్ఫ్ బాధితుల వెతలపై గవర్నర్ నరసింహన్‌ను కలిసి వినతి పత్రం అందించారు. తెలంగాణ నుండి 10 లక్షల మంది గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్నారని, ఇక్కడ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక వలస బాట పడుతున్నారని అక్కడ వారి జీవితాలకు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ బాధితుల సమస్యలపై గవర్నర్ నరసింహన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఏజెంట్ల బారిన పడి మోసపోయిన వారు, వివిధ దేశాలకు వలస పోయి తిరిగి వచ్చిన వారు అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, టీఆర్ఎస్ ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు ఎందుకు సాయం అందించడం లేదని ప్రశ్నించారు.

టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బొగ్గుబాయి, దుబాయి, మంబాయి వలసలుండవని ప్రచారం చేసిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత గల్ఫ్ బాధితులకు ఎలాంటి అవకాశాలు కల్పించకపోగా, కనీసం మూతపడ్డ పరిశ్రమలను కూడా తెరిపించలేకపోయారని మండిపడ్డారు. కేరళ, పంజాబ్ తరహాలో ఎన్ఆర్ఐ పాలసీ తీసుకువస్తామని 2014లో టీఆర్ఎస్ హామీ ఇచ్చిందని, ఆ దిశగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. గల్ఫ్ దేశాల్లో, గల్ఫ్ నుండి తిరిగి వచ్చి మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.6 లక్షలు చొప్పున పరిహారం చెల్లించి, బాధిత కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గల్ఫ్ బాధితులకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపచేయాలని, రేషన్ కార్డుల నుండి వారి పేర్లను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సచివాలయంలో గల్ఫ్ బాధితులకు ఒక సెల్ కూడా లేదని, గల్ఫ్ బాధితుల సమస్యల పరిష్కారానికి కేంద్ర విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నారని, వేలాది మంది బాధితులకు రక్షణగా నిలిచి సమస్యలు పరిష్కరించారని అన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్, మీడియా కమిటీ కన్వీనర్ వి.సుధాకర్ శర్మ, కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహ నాయుడు, పలువురు గల్ఫ్ బాధితుల కుటుంబీకులు లక్ష్మణ్ వెంట ఉన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**

# మెట్రోలో డా॥ లక్ష్మణ్ ప్రయాణం

మజ్లిస్ నిర్వాకంతోనే పాతబస్తీలో మెట్రో ప్రాజెక్ట్ పనులు ఆగిపోయాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ ఆరోపించారు. డిసెంబర్ 24న పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి లక్ష్మణ్ తార్నాక నుంచి అమీర్‌పేట్ వరకు మెట్రోరైలులో ప్రయాణించారు. మెట్రో స్టేషన్‌లో సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాతబస్తీలో మెట్రో రైలు పనులు ప్రారంభించే వరకూ ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. నగరంలో పెరుగుతోన్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని 72 కి.మీల దూరాన్ని మూడు కారిడార్‌లుగా విభజించి మూడేళ్లలో పూర్తి చేయాలని భావించినప్పటికీ ఐదేళ్లు గడుస్తున్నా ఒక్క కారిడార్ కూడా పూర్తి చేయలేదని






విమర్శించారు. మెట్రో రైలు ప్రయాణికులు టికెట్ ధరలు అధికంగా ఉన్నాయని భావిస్తున్నారని, సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలు మార్పు చేయాలని కోరారు. మెట్రోస్టేషన్‌లలో పార్కింగ్ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. బిజెపి హైదరాబాద్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరమణ, బండేపల్లి సతీష్, వెంకటేశ్ గౌడ్, కనకట్ల హరి, ప్రకాషగౌడ్, కన్నాభిరాం, కౌశిక్, శశి తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



మహాద్భుతాలను సాధించడానికి దృఢ నమ్మకం మూలం. - స్వామి వివేకానంద



# 'తలాక్'కు తలాక్ చెప్పిన మోదీ ప్రభుత్వం

• భువన

మహిళలను శక్తిమంతం చేయడానికి విశేష కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం మరో చారిత్రాత్మక చట్టానికి రూపకల్పన చేసింది. ముస్లిం సమాజంలో తరతరాలుగా వివక్షను ఎదుర్కొంటున్న మహిళలను ఆదుకునేందుకు సాహసోపేతమైన ముందడుగు వేసింది. గత 70 ఏళ్లలో ఏ ప్రభుత్వమూ చేయని ధైర్య సాహసాలను మోదీ ప్రభుత్వం ప్రదర్శించింది. ముస్లిం మహిళలను దీనస్థితిలోకి నెడుతున్న ముమ్మారు తలాక్‌కు మంగళం పాడింది. ముమ్మారు తలాక్ నిషేధిస్తూ సరికొత్త చట్టం తీసుకొచ్చింది. భర్తల వేధింపులను దిగమింగుకుంటోన్న ముస్లిం మహిళలకు ఈ చట్టం సరికొత్త వజ్రాయుధంగా మారింది. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో ఒకటైన ఆర్టికల్ 15 (సమానత్వపు హక్కు) విస్తరణ ఉద్దేశ్యంతో ఈ బిల్లు రూపొందించారు.



డా॥ లక్ష్మన్‌తో సంతోషం పంచుకున్న ముస్లిం మహిళలు

| బిల్లును వ్యతిరేకించిన పార్టీలు: | లోక్ సభలో మద్దతిచ్చి రాజ్యసభలో అడ్డుకున్న పార్టీలు: |
|---|---|
| ఆర్జేడీ, ఏఐఎంఐఎం, బీజేడీ, ఏఐఏడీఎంకే, ఆలిండియా ముస్లింలీగ్ | కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ |



ఎన్.రాంచందర్ రావుతో సంతోషం పంచుకున్న ముస్లిం మహిళలు

ముమ్మారు తలాక్ సంప్రదాయంతో ఎంతోమంది ఆడబిడ్డల జీవితం దుర్భరంగా మారడంతో దీనిపై సుప్రీం కోర్టు స్పందించింది. ఇది చట్ట వ్యతిరేకమనీ, దీనిపై ఆరు నెలల్లోగా చట్టాన్ని చేయాలనీ గత ఆగస్టులో ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుప్రీం తీర్పు నేపథ్యంలో మోదీ ప్రభుత్వం ముమ్మారు తలాక్ నిషేధిస్తూ బిల్లు



బిజెపిలో చేరిన ట్రిపుల్ తలాక్ పిటిషనర్ ఇష్రత్ జహాన్

రూపొందించింది. గత డిసెంబర్ 28న ముస్లిం మహిళల వివాహ హక్కుల రక్షణ బిల్లు – 2017ను లోక్‌సభలో ప్రవేశపెట్టగా... పెద్దగా అడ్డంకులు లేకుండానే మూజువాణి ఓటుతో అది ఆమోదం పొందింది. లోక్‌సభలో కొన్ని గంటల్లోనే బిల్లు ఆమోదం ప్రక్రియ పూర్తవడంతో రాజ్యసభలో నూ ఆమోదం పొందడం లాంచనమే అంతా అనుకున్నారు.

అయితే లోక్‌సభలో బలంలేని కాంగ్రెస్ తదితర పక్షాలు ఈ బిల్లుకు మద్దతు తెలిపి రాజ్యసభలోకి చర్చకు వచ్చిన సందర్భంగా తమ అసలు రంగు బయటపెట్టుకున్నారు. రాజ్యసభలో రగడ సృష్టించి బిల్లును అడ్డుకునేందుకు.. కనీసం జాప్యం చేసేందుకు తెగ ప్రయత్నించాయి. జనవరి 3న రాజ్యసభ ముందుకు వచ్చిన తలాక్ బిల్లుపై చర్చ జరగనీయకుండా విపక్షాలు అడ్డుపడ్డాయి. గందరగోళం నడుమ ఈ బిల్లును న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ప్రవేశపెట్టారు. తలాక్ పద్ధతి రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు పేర్కొన్న దృష్ట్యా బిల్లును అత్యవసరంగా ఆమోదించాలని అధికార పక్షం పట్టుబట్టినా విపక్షం చెవికెక్కించుకోవటం లేదు. రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందడం జాప్యం చేసే ఉద్దేశంతో ముందుగా వివిధ భాగస్వాముల అభిప్రాయాలనూ తెలుసుకోవాలనీ, దానికోసం దీనిని పార్లమెంటరీ కమిటీకి నివేదించాల్సిందేనని విపక్షం పేర్కొంది. బిల్లుకు లోక్‌సభలో మద్దతిచ్చి రాజ్యసభలో మోకాలడ్డడం చూస్తే కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు మరోసారి బయటపడ్డాయి. అయితే కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ తదితర విపక్షాలతో పాటు టీడీపీ కూడా గొంతు కలపడం గమనించాల్సిన విషయం.

లోక్‌సభలో ఆమోదం పొంది వచ్చిన బిల్లును పార్లమెంటరీ కమిటీకి నివేదించాలని, ఈ కమిటీలో ఏయే పార్టీల నుంచి ఏయే సభ్యులకు అవకాశం కల్పించాలో పేర్కొంటూ విపక్షనేత ఆనంద్‌శర్మ ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. బిల్లు లోక్‌సభ నుంచి వచ్చినందువల్ల ఇలా చేయలేమంటూ అరుణ్‌జైట్లీ అభ్యంతరం తెలిపారు. ఎలాంటి రూలింగ్ ఇవ్వకుండానే డిప్యూటీ ఛైర్మన్ పి.జె.కురియన్ సభను మరుసటి రోజుకు వాయిదా వేశారు. జనవరి 4న సైతం విపక్షం వైఖరిలో మార్పు రాలేదు. దీంతో పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన ఈ బిల్లు చట్టంగా రూపొందడంలో జాప్యమైంది. ఏది ఏమైనప్పటికీ ముస్లిం మహిళల హక్కులకు భంగం కలిగిస్తోన్న ముమ్మారు తలాక్ నిషేధ చట్టాన్ని తీసుకొచ్చేందుకు మోదీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు సాగుతోంది. ■

## సుప్రీంకోర్టు ఏం చెప్పింది?

ముమ్మారు తలాక్ ద్వారా అప్పటికప్పుడు ముస్లిం పురుషుడు తన భార్యకు విడాకులు ఇవ్వడం చట్ట వ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధమని 2017 ఆగస్టు 22న సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ముమ్మారు తలాక్ ఖురాన్‌కు వ్యతిరేకమనీ ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. తలాక్‌ను నిషేధిస్తూ ఆర్నెల్లలో చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాజకీయ పార్టీలన్నీ విభేదాలను పక్కనబెట్టి చట్టం చేసేలా ఏకతాటిపైకి రావాలని సుప్రీం సూచించింది.

## ముస్లిం మహిళల వివాహ హక్కుల రక్షణ బిల్లు - 2017లో ముఖ్యాంశాలు:

- బిల్లులో ట్రిపుల్ తలాక్‌ను కేసు పెట్టదగిన (కాగ్నిజబుల్), నాన్‌బెయిలబుల్ నేరంగా పేర్కొన్నారు. భార్యకు తలాక్ చెప్పిన భర్తకు జరిమానాతో సహా గరిష్టంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష విధించవచ్చు. బాధిత మహిళ తన కోసం, పిల్లల కోసం భర్త నుంచి జీవన భృతిని కోరే హక్కును బిల్లులో కల్పించారు. కేసును విచారించే ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జీవన భృతి మొత్తాన్ని నిర్ణయిస్తారు.
- రాతపూర్వకంగా లేక మొబైల్, ఈమెయిల్ వంటి ఎలక్ట్రానిక్ విధానంలో సహా ఏ రూపంలో చెప్పినా ట్రిపుల్ తలాక్ చెల్లదు. అలాగే చట్ట వ్యతిరేకం కూడా.
- మైనర్ పిల్లల్ని తన కస్టడీకి అప్పగించమని బాధిత మహిళ కోరే హక్కును బిల్లులో పొందుపరిచారు. పిల్లల కస్టడీపై మేజిస్ట్రేట్ నిర్ణయం తీసుకుంటారు.
- తక్షణం అమల్లోకి వచ్చే విడాకుల కోసం ముస్లిం పురుషుడు చెప్పే ముమ్మారు తలాక్ లేక ఇతర రూపాల్లో చెప్పే తలాక్ పద్ధతుల్ని బిల్లులో తలాక్‌గా నిర్వచించారు. ముస్లిం వ్యక్తిగత చట్టాలకు అనుగుణంగా ట్రిపుల్ తలాక్‌ను ఆచరిస్తున్నారు. దానిప్రకారం.. ముస్లిం పురుషుడు తన భార్యకు అప్పటికప్పుడు మూడు సార్లు తలాక్ చెపితే తక్షణం విడాకులు మంజూరవుతాయి.
- ఈ బిల్లు చట్టంగా రూపొందితే జమ్మూ కశ్మీర్ మినహా యావద్దేశం వర్తిస్తుంది.

# మహిళ జీవితాన్ని కాపాడిన తలాక్ బిల్లు



డిసెంబర్ 28న లోక్‌సభలో ఆమోదం పొందిన రోజే ట్రిపుల్ తలాక్ బిల్లు ఓ ముస్లిం మహిళ జీవితాన్ని కాపాడింది. ఆలస్యంగా నిద్రలేచిందని మూడుసార్లు తలాక్ చెప్పి దూరమైన భర్త మళ్లీ ఆమె దగ్గరికి వచ్చి మరోసారి ఇలాంటి తప్పు చేయనని లెంపలేసుకున్నాడు. ఈ ఘటన ఉత్తర ప్రదేశ్ రాంపూర్ జిల్లాలోని అజీజ్ నగర్‌లో జరిగింది.

గుల్ అష్పాన్ అనే మహిళకు ఖాసింతో ఆరు నెలల క్రితం పెళ్లయింది. డిసెంబర్ 27న ఆమె ఆలస్యంగా నిద్రలేవడంతో ఖాసిం రెచ్చిపోయాడు. భార్యను ఇష్టం వచ్చినట్టు చితక్కొట్టాడు. అంతటితో ఆగకుండా ఆమెను ఇంట్లో బంధించాడు. చిన్న కారణానికే తలాక్ చెప్పి.. వివాహ బంధాన్ని తెంచుకున్నాడు. ఆపై 3 సార్లు తలాక్ చెప్పి ఇంటి నుంచి పారిపోయాడు. ఈ విషయాన్ని ట్రిపుల్ తలాక్ బిల్లుపై చర్చ సందర్భంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ప్రస్తావించారు. అయితే డిసెంబర్ 28న లోక్‌సభలో ట్రిపుల్ తలాక్ బిల్లు పాసవడంతో ఆ శాడిస్టు భర్తలో మార్పు వచ్చింది. వెంటనే తన భార్య చెంతకొచ్చి తప్పును మన్నించమంటూ వేడుకున్నాడు. గుల్ అష్పాన్ లాంటి ఎంతోమంది అమాయక ముస్లిం మహిళలకు ఈ ట్రిపుల్ తలాక్ చట్టం న్యాయం చేకూరుస్తుంది.

# కాంగ్రెస్‌ది ద్వంద్వ వైఖరి



"కాంగ్రెస్ పరోక్షంగా తలాక్ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లుంది. అన్యాయాన్ని సరిచేయడానికి బంగారం లాంటి అవకాశం వచ్చినా కాంగ్రెస్ మాత్రం మోకాలడ్డుతోంది. లోక్‌సభలో మద్దతిచ్చి, రాజ్యసభలో అడ్డుకోవడంద్వారా బిల్లుపై కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తోంది. గృహ హింస కేసుల్లో బెయిల్ ఇవ్వరాదని న్యాయస్థానాలను కోరే విపక్షాలే ఇప్పుడు ముస్లిం మహిళల హక్కుల దగ్గరకు వచ్చేసరికి భిన్నమార్గాన్ని అనుసరిస్తున్నాయి."

**–అరుణ్ జైట్లీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి**





లోక్‌సభలో తలాక్ బిల్లు ఆమోదం పొందడంతో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

# మోదీ ప్రభుత్వానికి అభినందనలు



"ఒకేసారి ముమ్మారు తలాక్ చెప్పే పద్ధతి చెల్లదని చట్టం చేయడం ద్వారా ముస్లిం మహిళల్లో కొత్త ఆశలు కలగడమే కాకుండా వారికి గౌరవం పెరుగుతుంది. ఈ విషయంలో ప్రధాని నరేంద్రమోదీని, ఎన్డీఏ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నా. ఇదో చరిత్రాత్మక అడుగు."

**– అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు.**


# ఏ మతానికీ విరుద్ధం కాదు



"ఈ బిల్లు ఏ మతానికీ విరుద్ధం కాదు. మహిళలకు న్యాయం జరగాలనేదే మా ఉద్దేశం. ఇది రాజకీయాలకు, మతానికి సంబంధించిన అంశం కాదు. మానవత్వంతో ముడిపడింది. ముస్లింలకు అనుకూలంగా బిల్లును తేవడమే నేరమైతే ఆ నేరాన్ని పదిసార్లు చేస్తాం."

**– రవిశంకర్ ప్రసాద్, కేంద్ర న్యాయశాఖ మంత్రి**

## ముస్లిం మహిళల సాధికారతకు దోహదం



"చారిత్రాత్మక ట్రిపుల్ తలాక్ బిల్లు లోకసభలో ఆమోదం పొందడం హర్షణీయం. దీనిని బిజెపి రాష్ట్ర శాఖ స్వాగతిస్తోంది. ముస్లిం మహిళల సాధికారతకు ఈ బిల్లు దోహదం చేస్తుంది. ఇకపై మూడుసార్లు తలాక్ చెప్పి భార్యలకు విడాకులు ఇచ్చే భర్తలు శిక్షార్హులవుతారు. ఈ బిల్లుతో విడాకులు పొందిన మహిళలకు న్యాయం జరుగుతుంది. తగిన భరణమూ లభిస్తుంది. ముస్లిం మహిళలు ధైర్యంగా సమాజంలో నిలబడే అవకాశం కలిగింది.

"ముస్లిం మహిళల ప్రాథమిక హక్కులను పరిరక్షిస్తూ మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లును కొన్ని రాజకీయ పార్టీలు, వ్యక్తులు వ్యతిరేకించడం దురదృష్టకరం. ఓటుబ్యాంకు రాజకీయాలు మాని మహిళలకు మేలు చేసే ఈ చట్టానికి మద్దతుగా నిలవాలి. మతం పేరుతో ముస్లిం మహిళలకు అన్యాయం చేసే ట్రిపుల్ తలాక్ దురాచారానికి స్వస్తి పలకాలి."

**-డా॥ కె.లక్ష్మణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు**

# ముస్లిం మహిళల పట్ల వివక్ష కాంగ్రెస్ నిర్వాకమే



ట్రిపుల్ తలాక్ చట్టంతో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తోందన్న టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిపై బిజెపి జాతీయ నేత నల్లు ఇంద్రసేనా రెడ్డి నిప్పులు చెరిగారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ముస్లిం మహిళలు తీవ్రమైన వివక్షకు గురయ్యారని, అయినా వారు ఏ నాడూ నోరు మెదపలేదని విమర్శించారు. 70 ఏళ్ల తర్వాత కూడా ముస్లిం మహిళల హక్కుల గురించి, వారి ఆత్మాభిమానం గురించి, వారి జీవన ప్రమాణాల గురించి మాట్లాడే పరిస్థితి రావడం శోచనీయమని, అయితే ఇది కాంగ్రెస్ నిర్వాకమే అని ధ్వజమెత్తారు.

షాబానో కేసులో ముస్లిం మహిళలకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునిస్తే, తీర్పునకు వ్యతిరేకంగా ఆనాడు రాజీవ్‌గాంధీ ప్రభుత్వం చట్టం చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ముస్లిం మహిళలపై జరుగుతున్న అన్యాయనికి వ్యతిరేకంగా చట్టం తెస్తే దాన్ని తప్పుపట్టడం సబబు కాదన్నారు. ఎవరి పాలనలో మతవిద్వేషాలు చెలరేగాయో చార్మినార్ వద్ద చర్చించడానికి సిద్ధమా అని ఉత్తమ్‌కు సవాల్ విసిరారు.



60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దాదాపు వందకు పైగా మతకలహాలు జరిగి వేల మంది దుర్మరణం చెందారని తెలిపారు. ముస్లింల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి నరేంద్ర మోదీ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని స్పష్టం చేశారు.



జనవరి 2న ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆమెకు నివాళులు అర్పించిన రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాటం నర్సింహా యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కుమార్, అధికార ప్రతినిధి ఏ.రాకేష్ రెడ్డి, దాసరి మల్లేశం తదితరులు



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, సీనియర్ నేత బద్దం బాల్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన తాండూరు నియోజకవర్గానికి చెందిన ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు



చేయడానికి చాలా సమయం పట్టేలా ఉందంటూ యువత వదిలిపెట్టిన పనిని చేయడానికి వృద్ధాప్యం సిద్ధమవుతుంది. - సోమర్‌సెట్ మామ్

వర్తమానం

# రాష్ట్రంలో నిరసన తెలిపే హక్కు లేదా..!?

24 గంటల ఉపవాసదీక్షకు పూనుకున్న మందకృష్ణను రెండోసారి అరెస్ట్ చేయడం చూస్తే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉందా లేదా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయని బిజెపి శాసనసభా పక్షనేత జి. కిషన్‌రెడ్డి విమర్శించారు. మందకృష్ణపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని హితవు పలికారు. టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణకు మొదటి ముఖ్యమంత్రిగా దళితున్ని చేస్తామన్న కేసీఆర్.. అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. దీనిని ప్రశ్నించిన మందకృష్ణపై ద్వేషాన్ని పెంచుకుని అణచివేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసేందుకు కేసీఆర్ అనేక కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. అయినా ఎస్సీ సామాజిక వర్గం ఎంతో సంయమనంతో వ్యవహరించిందని, ఇటీవల మృతి చెందిన ఎమ్మార్పీఎస్ మహిళా కార్యకర్త భారతి సంతాపసభలో పోలీసులు రెచ్చగొట్టినా ఓపికతో ఉన్న మందకృష్ణను జైలుకు పంపారని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు.

అక్రమ కేసులు బనాయించి ఉద్యమాలను అణచివేస్తున్న ఈ ప్రభుత్వం.. ప్రజాస్వామ్య విలువల్ని కాలరాశారని విమర్శించారు. విద్యార్థులు, రైతులు, కార్మికులు, రాజకీయ పార్టీలు నిరసన తెలపడానికి వీల్లేకుండా ధర్నాచౌక్‌ను ఎత్తివేసిన సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పూర్తిగా నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నారని నిప్పులు చెరిగారు. శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించక పోతే ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తానని, అవసరమైతే యుద్ధానికి సిద్ధమని చెప్పారని, ముఖ్యమంత్రి ధర్నాలు, యుద్ధాలు చేయడానికి హక్కులుం టాయి.. కానీ తెలంగాణ ప్రజలకు తమ నిరసనను తెలిపే హక్కు లేదా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

ఖమ్మంలో తమ పంటకు గిట్టుబాటు ధర కావాలని అడిగిన మిర్చి రైతుల్ని జైలుకు పంపించిన ఘనత ఈ టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు చేసుకోవడానికి రాజ్యాంగంలో పూర్తి హక్కులున్నాయని, ఖచ్చితంగా తెలంగాణ ప్రజలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై బిజెపి యుద్ధం చేస్తుందని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తుందని తేల్చి చెప్పారు.



కాంగ్రెస్ కుహానా రాజకీయాలు, ముస్లింలకు అక్రమంగా రిజర్వేషన్లు కల్పించిన ఫలితంగా తెలంగాణలో గిరిజనులకు రిజర్వేషన్ల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని కిషన్‌రెడ్డి వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే జనాభాలో 10 శాతం ఉన్న గిరిజనులకు 6 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నారని, మిగితా నాలుగు శాతం ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. 2007లో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా బిసి–ఇ కేటగిరిని రద్దుచేసి ఆ స్థానంలో ఎస్టీలకు అదనంగా 4 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

# ఆరోగ్యశ్రీపై నిర్లక్ష్యం తగదు

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తెలంగాణలో పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సహాయంతో వైద్యం అందించే ఆరోగ్యశ్రీ పథకం నీరుగారి పోతుందని బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీపై ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలని కోరుతూ కిషన్‌రెడ్డి జనవరి 1న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించడంతో ఈ పథకం అమలులో అనేక ఇబ్బందులు ఎదురువుతున్నాయని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి అమలవుతున్న ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చడంలో ఔచిత్యమేమిటో అర్థం కావడం లేదన్నారు.

పేద ప్రజల ఆరోగ్యానికి ఉద్దేశించిన ఈ పథకాన్ని నీరుగార్చడమంటే పేదల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించడమే అని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవలు అందిస్తున్న ప్రైవేట్ వైద్యశాలలకు గత మార్చి 2017 నుండి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో రూ.600 కోట్లకు పైగా బకాయిలు పేరుకపోయాయని గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం నిర్దేశించిన 'ఇహెచ్ఎస్' పథకం కింద రూ.250 కోట్లకు పైగా బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని తెలిపారు. సకాలంలో వీటిని చెల్లించని కారణంగా అనేక ప్రైవేట్ వైద్యశాలలు ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవలను నిరాకరిస్తున్నాయని వాపోయారు. ఫలితంగా పేద, మధ్య తరగతి ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించని కారణంగా మూత్రపిండాలు చెడిపోయిన రోగులకు చేయాల్సిన డయాలసిస్ వంటి వైద్య సేవలను కూడా ప్రైవేట్ ఆస్పత్రులు నిరాకరిస్తున్నాయన్నారు.

ఈ పథకం అమలవుతుందన్న విశ్వాసంతో గ్రామీణ ప్రాంతాల నుండి ఆస్పత్రులకు వెళ్తున్న పేదలకు ఆరోగ్యశ్రీని నిరాకరిస్తూ, పూర్తి బిల్లు చెల్లించాలని ఆస్పత్రులు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. ఫలితంగా సకాలంలో వైద్యం అందకపోవడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధిలేని పరిస్థితులలో పేద ప్రజలు అప్పులు చేసి, ఆస్తులు తెగనమ్ముకుని వైద్యం చేయించుకుంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ బకాయిలు చెల్లించడంలో చొరవ చూపి పేదలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సీఎంను కిషన్‌రెడ్డి అభ్యర్థించారు.

**–జనసందేశ్ ప్రతినిధి**




# తెలుగు విశ్వవిద్యాలయాన్నీ పట్టించుకోండి!

**బాచుపల్లి తెలుగు విశ్వవిద్యాలయం దుస్థితిపై రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ డిసెంబర్ 20న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు. ఆ లేఖ జనసందేశ్ పాఠకుల కోసం**



**శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు**
గౌరవ ముఖ్యమంత్రి
తెలంగాణ రాష్ట్రం.
**ఆర్యా,**

**తెలుగు విశ్వవిద్యాలయం - ఒక విషాద గాథ**

ప్రపంచ తెలుగు మహా సభలు హైదరాబాద్‌లో నిర్వహించడం సంతోషం. తెలుగు భాష వికాసం, అభివృద్ధికి తోడ్పడితే అంతకన్నా కావాలసిందేమీ లేదు. కానీ ఇదే సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో గత మూడున్నర సంవత్సరాలుగా అధికార భాషగా తెలుగు అమలు చేయడం, భాష పురోభివృద్ధికి చర్యలు చేపట్టడం, తెలుగు సంబంధిత సంస్థల కార్యకలాపాలు, పనితీరుపై ప్రభుత్వ పర్యవేక్షణ, నిధుల కేటాయింపు తదితర అంశాలపై సమగ్రంగా, లోతుగా పరిశీలించవలసిన అవసరం ఉంది.

తెలుగు భాష పురోగతి కోసం తెలుగు అకాడమీ, తెలుగు విశ్వవిద్యాలయం, అధికార భాషా సంఘం, తెలంగాణ సారస్వత పరిషత్తు, తెలుగు భాషా సమితి, శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషా నిలయం తదితర అనేక సంస్థలు పనిచేస్తున్నాయి. ఇందులో ప్రధానమైనది తెలుగు విశ్వవిద్యాలయం.

తెలుగు భాష, కళలు, సంస్కృతి, అచార, వ్యవహారాలు, సంప్రదాయాల పరిరక్షణ కోసం 1980వ దశకంలో హైదరాబాద్ కేంద్రంగా విశ్వవిద్యాలయం, వరంగల్, శ్రీశైలం, రాజమండ్రిలో ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్‌లో కూడా ఉస్మానియా క్యాంపస్‌లో హాస్టల్, పబ్లిక్ గార్డెన్‌లో కాలేజీ విడివిడిగా ఉండటంతో ఒక విశ్వవిద్యాలయ రూపం సంతరించుకోలేదనే ఉద్దేశ్యంతో 2003లో బాచుపల్లిలో 100 ఎకరాల విశాల ప్రాంగణంలో నూతన క్యాంపస్‌కు శ్రీకారం చుట్టడం జరిగింది. విద్యార్థుల వసతి గృహాలు, గ్రంథాలయం, కళాశాల, పరిపాలనా భవనం నిర్మాణ పనులు ప్రారంభమైనాయి. ప్రస్తుతం ఒక్కొక్క భవనం ఒక్కో రీతిన ఉన్నాయి.

**విద్యార్థుల వసతి గృహం:**

సుమారు 50 గదులతో 2005లో ప్రారంభానికి నోచుకున్న ఈ హాస్టల్‌లో మొదట్లో 100మంది విద్యార్థులుండేవారు. ప్రస్తుతం 50 మంది మాత్రమే ఉంటున్నారు. హాస్టల్‌లో మంచినీటి వసతి లేదు. స్థానిక గ్రామపంచాయతి వారు దయతలచి రోజూ ఒక ట్యాంకర్ నీరు పోస్తున్నారు. విద్యార్థులు రోజూ పబ్లిక్ గార్డెన్‌లోని కళాశాలకు వెళ్లాలి. కానీ బస్సు సౌకర్యం లేదు. హాస్టల్ నిర్వహణ సక్రమంగా లేదు. ఉన్న విద్యార్థులంతా రెండు స్నానం గదులలోనే సర్దుకోవాల్సినటువంటి పరిస్థితి ఉంది. కేర్‌టేకర్, వార్డెన్ ఎవరూ అందుబాటులో ఉండరు. కనీస పర్యవేక్షణ కూడా లేక విద్యార్థులు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. విద్యార్థులు పాములు, తేళ్లతో సహవాసం చేయాల్సి వస్తోంది. విద్యార్థులు అనారోగ్యానికి గురైతే కనీసం పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు.

**గ్రంథాయం:**

2005లోనే నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ విశాల భవనాన్ని తెరిచే వారే లేరు. ఎన్నో విలువైన పుస్తకాలు చెదలు పట్టే ప్రమాదం ఉంది. దుమ్ము, ధూళితో నిండిపోయిన ఈ గ్రంథాలయ భవనాన్ని చూస్తే దుఃఖం వస్తుంది.

**పరిపాలనా భవనం:**

తెలుగు సంస్కృతి ఉట్టిపడే విధంగా నిర్మాణశైలి కలిగి ఉన్న మూడు అంతస్థుల విశాలమైన భవనం ఖాళీగా ఉండి చెత్త, చెదారంతో దర్శనమివ్వడం విచారకరం.

**కళాశాల భవనం:**

నిర్మాణం పూర్తయినప్పటికీ ఇంకా కొన్ని పనులు పెండింగులో ఉన్నాయి. ఇదీ నిరుపయోగంగానే ఉంది. ఈ విధంగా తెలుగు విశ్వవిద్యాలయం పరిస్థితి ఒక విషాద గాథను తలపిస్తుంది. దాదాపు వేయి కోట్ల రూపాయల విలువైన భూమి కబ్జాలకు గురవుతున్నా రక్షించే వారు లేరు. బాచుపల్లిలో తెలుగు విశ్వవిద్యాలయం ఉన్న సంగతి ప్రభుత్వానికి తెలుసా..?

ప్రపంచ వ్యాప్తంగా 42 దేశాల నుండి వచ్చిన ప్రతినిధులతో పాటు వేలాది మంది తెలుగు కవులు, పండితులు, కళాకారులు, భాషాభిమానులు పాల్గొంటున్న ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా అయినా “తెలుగు విశ్వవిద్యాలయం” ఉందనే విషయాన్ని గుర్తించి విద్యార్థుల భవిష్యత్తు, తెలుగు భాషా వికాసం కోసం కనీసం రూ.100 కోట్లు కేటాయించి విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని కోరుతున్నాను.

ధన్యవాదాలు.

భవదీయ
**డా॥ కె.లక్ష్మన్**



ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. – దీన్‌దయాళ్జీ

# కులభూషణ్ జాధవ్ ఉదంతంలో ఓటమి పాకిస్థాన్‌దే

• రాకా

తమ దేశంలోని చెరసాలలో బందీగా ఉన్న భారత మాజీ నేవీ ఆఫీసర్ కులభూషణ్ జాధవ్‌ను కలిసేందుకు, అతనితో మాట్లాడేందుకు జాధవ్ భార్యకు, తల్లికి పాకిస్థాన్ అనుమతినిచ్చింది. అయితే వారిని అన్ని విధాలా అవమానించడమే కాదు, మొత్తం కలయికనే ఒక ప్రహసనంగా మార్చేసింది. కులభూషణ్ భార్య చెప్పులను సైతం పాకిస్థాన్ ఉంచేసుకుంది. పాక్ మీడియా వేటకుక్కల్లా కులభూషణ్ భార్య, తల్లిలపై ప్రశ్నలు, విమర్శల వర్షంతో విరుచుకుపడింది.

అయితే ఇందులో కొన్ని లాభాలు కూడా ఉన్నాయి. కులభూషణ్ తల్లికి, భార్యకి తమ కుమారుడు క్షేమంగానే ఉన్నాడని, చనిపోలేదని తెలిసింది. కులభూషణ్‌కు కూడా తమ కుటుంబసభ్యులను చూసే అవకాశం దక్కింది. కాగా ఈ మొత్తం సంఘటన పాకిస్థాన్ నిజస్వరూపాన్ని బయటపెట్టింది. ఇద్దరు హిందూ మహిళల బొట్లు చెరిపి, వారి మంగళసూత్రాలను తొలగించమని, వారిని తమ మాత భాష మరాఠీలో మాట్లాడడానికి అనుమతించక పాకిస్థాన్ తన దివాళాకోరు తనాన్ని ప్రపంచానికి తెలియచెప్పుకొంది. పాకిస్థాన్ వ్యవహరించిన తీరు, రాయబారులకు నిందితుడిని కలిసే అవకాశాన్ని ఇచ్చే కాన్సులర్ యాక్సెస్‌ను ఇవ్వకపోవడం పాకిస్థాన్‌కు అంతర్జాతీయంగా వ్యతిరేకాంశాలుగా పరిణమిస్తాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. భారత్ కాన్సులర్ యాక్సెస్ కోసం అంతర్జాతీయ న్యాయస్థానంలో గట్టిగా వాదించడానికి బలమైన ఆధారాలు దొరికాయి. వియన్నా కన్వెన్షన్ ప్రకారం విదేశాల్లో బందీలుగా ఉన్న వారికి కాన్సులేట్ అధికారులను కలుసుకునేందుకు వీలు కల్పించాలి. దీని వల్ల బందీకి నిబ్బరం వస్తుంది. అతనికి ధైర్యం వస్తుంది. అతనికి చట్టపరమైన సహకారం అందుతుంది. కులభూషణ్‌కి కాన్సులర్ యాక్సెస్ ఇవ్వకుండానే న్యాయస్థానం తీర్పునివ్వడం పాకిస్థాన్ కేసును అంతర్జాతీయ కోర్టులో బలహీనపరుస్తుంది. పాక్ కోర్టుల వ్యవహారశైలిపై ప్రశ్నలు లేవనెత్తేందుకు భారత్‌కు అవకాశం లభించినట్టయింది.

మరోవైపు ఎంత మొండిగా వ్యవహరించినా, సరబ్‌జీత్ కేస్‌లో లాగా కులభూషణ్‌ను ఎవరూ చంపకుండా ఉండేందుకు పాకిస్థాన్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. మరోవైపు భార్యకు, తల్లికి కులభూషణ్‌ను కలిసేందుకు వీలు కల్పించాల్సి వచ్చింది. దీనివల్ల పాక్ ధోరణిలో కొంత మెత్తదనం వస్తోందని అర్థం చేసుకోవచ్చు.

జాధవ్‌ను గూఢచారిగా చెప్పేందుకు పాకిస్థాన్ ప్రయత్నం చేస్తోంది. అతను ఇరాన్ నుంచి బలూచిస్థాన్‌లోకి ప్రవేశించినట్టు పాకిస్థాన్ చెబుతోంది. అదే నిజమైతే అతనికి స్థానికుల నుంచి సహకారం ఖచ్చితంగా లభించి ఉండాలి. వారి వివరాలేమీ లేకుండా చార్జిషీటును దాఖలుచేయడం ద్వారా పాకిస్థాన్ పప్పులో కాలేసింది. సహకరించిన స్థానికుల గురించి చార్జిషీటులో ఎలాంటి ప్రస్తావనా లేదు. ఇది కూడ అంతర్జాతీయ న్యాయస్థానంలో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పనిచేయడం ఖాయం. మొత్తం మీద భారత్ కులభూషణ్ ఉదంతం ద్వారా అంతర్జాతీయంగా పాకిస్థాన్ నిజ స్వరూపాన్ని వెలుగులోకి తేగలిగింది.■



"జాధవ్‌కు ఒకరు తల్లి, మరొకరు భార్య. వారిద్దరూ వివాహితులైన మహిళలు. ఇద్దరినీ ఆ కుమారుడి ముందు వితంతువులుగా నిలబెట్టారు. ఇంతకంటే దారుణమైన అవమానం మరొకటి ఉండదు. ఈ చర్యను ఖండించడానికి మాటలు చాలవు.

"ఒకసారేమో వాటిల్లో రికార్డర్ ఉందంటారు. ఇంకొకసారి చిప్ ఉందంటారు. మరోసారి కెమెరా ఉందంటారు. ఇంతకన్నా అసంబద్ధ ఆరోపణ, ఇంతకన్నా పెద్ద అబద్ధం మరొకటి ఉండదు. ఇంకా నయం. అందులో బాంబు ఉందనలేదు. రెండు దేశాల మధ్య సంబంధాలను ముందుకు తీసుకెళ్లడానికి ఈ సమావేశం ఒక ముందడుగయ్యేది. కానీ రెండు దేశాలు ముందుగా ఏర్పర్చుకున్న అవగాహనను తుంగలో తొక్కే విధంగా ఈ భేటీని నిర్వహించడం తీవ్ర నిరాశ కలిగించింది.

"కుల్‌భూషణ్ జాధవ్‌తో ఆయన తల్లి, భార్య సమావేశాన్ని మానవతా దృక్పథంగా పాక్ అభివర్ణిస్తోంది. వాస్తవానికి ఈ సమావేశంలో మానవత్వం, కారుణ్యం రెండూ లేకుండా పోయాయి. పాకిస్థాన్ దుష్ప్రవర్తనను ఈ సభ, ఈ సభ ద్వారా భారత ప్రజలు తీవ్రంగా ఖండిస్తారని, జాధవ్ కుటుంబానికి సంఘీభావం ప్రకటిస్తారనే సంపూర్ణ విశ్వాసం నాకుంది."

**–సుష్మా స్వరాజ్, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి**

## సిమ్లావాసులను ఆశ్చర్య పర్చిన మోదీ




రోడ్డు పక్కన ఉన్న ఓ కాఫీహౌజ్ వద్ద ఓ భారీ కాన్వాయ్ అకస్మాత్తుగా ఆగింది. అందులోని ఓ వాహనం నుంచి వీవీఐపీ కిందకి దిగారు. నేరుగా ఆ హోటల్ దగ్గరకెళ్లి కాఫీ రుచి చూశారు. అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. ఈ వీవీఐపీ మరెవరో కాదు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.

హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో ఇది చోటు చేసుకుంది. డిసెంబర్ 27న సీఎం జైరామ్ ఠాకూర్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన మోదీ.. సిమ్లా వాసులను ఈ విధంగా ఆశ్చర్యపరిచారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన తర్వాత హెలిప్యాడ్ వద్దకు రోడ్డు మార్గాన వెళుతూ.. తనకు ఇష్టమైన కాఫీ రుచి చూశారు.

గతంలో పార్టీ పనుల మీద సిమ్లాకు వచ్చినప్పుడల్లా మోదీ.. ఇండియన్ కాఫీహౌజ్‌లో చాయ్ తాగి కాసేపు అక్కడ సేద తీరేవారు. మళ్లీ ఇన్నాళ్లకు సిమ్లాకు రావడంతో.. ఆయన ఆ పాత మధురాన్ని గుర్తు చేసుకొని, కాఫీ తాగి పలువురితో ఫోటోలు కూడా దిగారు. ఈ సందర్భంగా ప్రధానిని సెల్‌ఫోన్లలో చిత్రీకరించడానికి అభిమానులు ఎగబడ్డారు.■

సిద్ధాంతాల పట్ల నమ్మకం ఎంత అవసరమో, వాటిని ఆచరణలో పెట్టడంలో క్రమశిక్షణ అంతే అవసరం. – దీన్‌దయాళ్జీ

వర్తమానం

# మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించండి!

## కేంద్రమంత్రులకు బిజెపి తెలంగాణ వినతి



రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయ పండుగ గుర్తింపు తీసుకొచ్చేందుకు బిజెపి తెలంగాణ నేతలు విశేషంగా కృషి చేస్తున్నారు. ఆదివాసీ కుంభమేళగా ప్రసిద్ధి చెందిన వన దేవతల మహాజాతరకు రావలసిందిగా కేందద్రమంత్రులను ఆహ్వానించారు. డిసెంబర్ 22న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు.. డిసెంబర్ 29న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు నేతృత్వంలో.. రెండు



విడతలుగా బిజెపి ప్రతినిధుల బృందం దిల్లీలో పర్యటించి పలువురు కేంద్ర మంత్రులను కలిసి సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని విజ్ఞప్తి చేసింది. డిసెంబర్ 22న కేంద్ర పర్యాటక శాఖ మంత్రి అల్ఫోన్స్ కన్నంతానమ్, కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరి, కేంద్ర సాంస్కృతికశాఖ మంత్రి మహేష్ శర్మ, కేంద్ర ఎరువులు రసాయనాలశాఖ మంత్రి అనంత కుమార్, కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లను కలిసి ఆహ్వానించారు. డిసెంబర్ 29న కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభు, కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, కేంద్ర జౌళి శాఖామంత్రి స్మృతి ఇరానీ, కేంద్ర గిరిజన సంక్షేమ శాఖామంత్రి జ్యుయల్ ఓరంలతోపాటు పలువురు పార్లమెంట్ సభ్యులను కలిసి సమ్మక్క సారమ్మ జాతరలో





పాల్గొనాలని ఆహ్వానించారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడారం జాతరకు కోట్ల సంఖ్యలో భక్తులు హాజరవుతారని, ముఖ్యంగా గిరిజనులు పెద్ద ఎత్తున తరలివస్తారని కేంద్రమంత్రులకు వివరించారు. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతరలో తెలంగాణ నుండే కాకుండా ఏపీ, ఒడిశా, ఛతీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి తండోప తండాలుగా భక్తులు పాల్గొంటారని తెలిపారు. గిరిజన సంస్కృతిని, ఔన్నత్యాన్ని చాటిచెప్పే జాతరగా వివరించారు. అంతేకాదు ఈ జాతర ప్రాశస్త్యాన్ని, దాని వెనక వృత్తాంతాన్ని విశదీకరించారు. బిజెపి తెలంగాణ బృందం విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రులు ఈ జాతరను జాతీయ పండుగగా గుర్తించే విషయన్ని తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా జాతరలో కూడా పాల్గొంటామని చెప్పారు.







అదేవిధంగా తెలంగాణలోని ప్రముఖ బౌద్ధ పుణ్యక్షేత్రాలైన కోటిలింగాల, ధూళికట్ట, ఫనిగిరి, నేలకొండపల్లి, కొండాపూర్, గాజులబండను బౌద్ధ వలయంగా గుర్తించి, నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని పర్యాటక శాఖ మంత్రి అల్ఫోన్స్ కన్నంతానమ్‌ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదన వస్తే తప్పకుండా పరిశీలిస్తామని ఆయన చెప్పారు.

తెలంగాణ గుండా వెళ్లే 44, 63 జాతీయ రహదార్లను ఎకనామిక్ జోన్లుగా ప్రకటించాలని, హైదరాబాద్-విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవేను ఏర్పాటు చేయాలని, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ, ఆదిలాబాద్ నగరాలకు రింగ్‌రోడ్డు నిర్మించాలని, వరంగల్, నిజామాబాద్ పట్టణాల్లో లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేయాలని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారిని కోరారు. సూర్యాపేట-ఖమ్మం జాతీయ





రహదారిపై బండమీది చందుపట్ల వద్ద బైపాస్ రోడ్డు నిర్మించాలని కోరగా మంత్రి సుముఖత వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి ఒక బృహత్తర ప్రాజెక్టును ప్రకటించబోతున్నామని జలవనరుల శాఖ మంత్రి కూడా అయిన నితిన్ గడ్కరి బిజెపి ప్రతినిధి బృందానికి తెలిపారు.

పెట్రోలియంశాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్‌ను కలిసి తెలంగాణలో ఉజ్వల పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఇందుకు అంగీకరించిన



మంత్రి త్వరలోనే తెలంగాణలో ఉజ్వల పథకాన్ని ప్రారంభించి పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని తెలిపారు. భాగ్యనగరానికి పైపులైన్ల ద్వారా గ్యాస్ సరఫరా చేస్తామన్నారు.

ఈ బృందంలో బిజెపి శాసనమండలి పక్ష నాయకుడు ఎన్.రాంచందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు చందా లింగయ్యదొర, డా॥ టి.రాజేశ్వర్ రావు, కుంజా సత్యవతి, వన్నాల శ్రీరాములు, సంకినేని వెంకటేశ్వర రావు, కాశిపేట లింగయ్య, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ ఎస్.మల్లారెడ్డి, ఎస్టీ మోర్చా జాతీయ కార్యదర్శి అమర్‌సింగ్ పవార్ తదితరులు ఉన్నారు.

-జనసందేశ్ ప్రతినిధి





ప్రతి హిందువూ హిందూ దేశ చరిత్ర చదివి తీరాలి. - మహాత్మాగాంధీ

భావ పరివర్తన చాలదు, హృదయ పరివర్తన కావాలి. - శ్రీ దత్తోపంత్ ఠెంగ్డే

# వ్యక్తిని ఆత్మ జాతిని 'చితి' నడిపిస్తాయి!

● శివరాం

మనుషులు కలిసి జీవించడం వల్ల సమాజం, జాతి జన్మించేట్లయితే కలిసి జీవిస్తుండగానే అంతరించిపోయిన జాతుల మాటేమిటి? కొన్ని ప్రాచీన జాతులు అంతరించినట్లు తెలిసిందే.

### బలమైన ప్రాచీన జాతులేల అంతరించాయి!

ప్రాచీన గ్రీకు జాతి ముగింపునకు వచ్చింది. ఈజిప్టు నాగరికత అలాగే అంతర్థానమైంది. బాబిలోనియా, సిరియా నాగరికతలు ఇప్పుడు చారిత్రక అంశాలు మాత్రమే. ఆ జాతి జనులు కలిసి జీవించడం మానేసిన కాలమేదైనా ఉందా? ఆ ప్రజలలో ఉన్న విస్తృత తేడాలే ఆ జాతుల పతనానికి దారి తీశాయన్నది నిజం. నాటి గ్రీసు అలెగ్జాండరును తయారు చేసింది. హీరోడటస్, యులిస్సెస్, ఇంకా అరిస్టాటిల్, సోక్రటీసు, ప్లేటో గ్రీసులో తయారైనవారు. ఆ వారసత్వానికి చెందిన వారే నేటి గ్రీసులో ఉంటున్నారు. వారి వారసత్వంలో ఎలాంటి అంతరాయం కలగలేదు. ఎందుకంటే గ్రీసు దేశంలో జనం పూర్తిగా లేకుండా పోయిన కాలం గాని, సరిక్రొత్త జాతి ఆ దేశంలో బతకడం ఆరంభించిన కాలం గాని ఎన్నడూ లేదు. అలాంటిదెప్పుడూ జరగలేదు. పురాతన గ్రీకు తండ్రీ కొడుకుల వారసత్వానికి ఎన్నడూ ఆటంకం కలగలేదు. నేటి గ్రీకులకు 250 నుండి 500 తరాలకు పూర్వం గల ప్రాచీనుల జాడలను తెలుసుకోవచ్చు. ఐనప్పటికీ నేడు ప్రాచీన గ్రీకు జాతి ఉనికి లేదు. పాత ఈజిప్టు జాతి విషయం కూడా అంతే. ఆ స్థలాల్లో కొత్త జాతులు లేచాయి. ఇదెలా సంభవించింది? కేవలం సహజీవనం వల్ల జాతులు ఉనికిలోకి రావు అనేది కాదనలేని సత్యం. క్షీణత నొందుతున్న ఈ జాతి జనుల జీవితాల్లో వారు సామూహిక జీవనం మానిన కాలమే లేదు. మరోవైపున ఇజ్రేలీ యూదులు దూర తీరాలకు చెల్లాచెదురై శతాబ్దాల తరబడి ఇతర ప్రజలతో కలిసి జీవించారు. ఐనప్పటికీ వారు సహజీవనం కారణంగా తాము జీవించిన సమాజాల్లో అంతమై పోలేదు. కాబట్టి, ఒక భూభాగం మీద నివసించడం మాత్రమే కాక జాతి భావనకు మూలం మరేదో ఉందనేది స్పష్టం.



### జాతి అనగా నేమి?

ప్రజల ముందుంచిన లక్ష్యంలో జాతి భావన మూలం ఉన్నది. ఒక లక్ష్యంతో, ఆదర్శంతో, ఒక కార్యక్రమంతో ఒక ప్రత్యేక భూభాగాన్ని తమ మాతృభూమిగా భావిస్తూ జీవించే సమూహం జాతిగా ఏర్పడుతుంది. ఒక ఆదర్శం, మాతృ భూమి ఈ రెంటిలో ఏది లేకపోయినా జాతి కాజాలదు. మనిషిలో వ్యక్తిత్వ సారమైన 'స్వ'ఉన్నది. శరీరంతో దానికి సంబంధం తెగిపోతే ఆ మనిషి మరణించాడని అంటారు. అలాగే ఒక జాతికి ఒక ఆలోచన, ఆదర్శం లేదా మూలభూత నియమం ఆత్మ ఉన్నది.

మనిషి మళ్ళీ మళ్ళీ జన్మిస్తాడని నమ్ముతున్నప్పటికీ పునర్జన్మ ఎత్తిన మనిషి విభిన్న వ్యక్తే. వారిని వేర్వేరు వ్యక్తులుగానే చూస్తాం. ఆత్మ ఒక శరీరాన్ని విడచి మరో దేహంలోకి ప్రవేశిస్తుంది. కాని ముందటిది, తరువాతది రెండూ వేర్వేరు వ్యక్తులే. ఒక మనిషి శరీరం నుండి అతని ఆత్మ వెళ్ళిపోవడమే అతని అంతం. శరీరంలోని మిగతా భాగాలు కూడా మారుతుంటాయి. బాల్యం నుండి వృద్ధాప్యానికి విపరీతమైన మార్పు ఉంటుంది. మీ శరీరంలోని ప్రతి కణం కొద్ది సంవత్సరాల్లోనే కొత్తకణంతో భర్తీ చేయబడుతుందని జీవ శాస్త్రజ్ఞులు చెపుతారు. పలురకాల మార్పులు చోటు చేసుకుంటాయి. శరీరంలో ఆత్మ నిరాటంకంగా ఉంటుంది కనుక దేహం తన ఉనికిని కొనసాగిస్తుంది. అలాంటి సంబంధాన్ని తర్కంలో "అస్తిత్వ న్యాయం" అంటారు. ఈ అస్తిత్వం కారణంగానే ఉనికి కొనసాగడాన్ని దేనిలోనైనా మనం గుర్తిస్తాం. ఈ సందర్భానికి తగిన క్షురకుని కత్తి కథ తెలుసుకుందాం. ఓ క్షురకుడు ఖాతాదారుడి గడ్డం గీస్తూ, తన కత్తిని చూపి, "దీనికి 60 ఏళ్ళు. మా నాన్న కూడా దీంతో పనిచేశాడు అని గర్వంగా చెప్పు కున్నాడు. కత్తిపిడి మరీ కొత్తదానిలా మెరుస్తుంటే ఖాతాదారుడు విస్తుపోయాడు. "పిడి బాగా మెరుస్తున్నదే! 60 ఏళ్ళుగా దీని మెరుపును ఎలా కాపాడ గలిగారు?" అడిగాడతను. దీంతో క్షురకుడూ మురిసి పోయాడు. కత్తి పిడిని 60ఏళ్ళ పాటు కొత్తదానిలా భద్రపర్చడం సాధ్యమేనా! "ఆర్నెల్ల కితమే దాన్ని మార్చాను" సహజధోరణిలో చెప్పాడు అతను. ఖాతాదారుడు మరింత ఆసక్తితో ఈ స్టీలు ఎప్పటిది? అంటే మూడేళ్ళ నాటిది అని సమాధానం. టూకీగా చెప్పాలంటే పిడీ మారింది, స్టీలూ మారింది. ఐనప్పటికీ ఆ కత్తి పాతదే. దాని అస్తిత్వం యధాతథం. అలాగే ఒక జాతికి కూడా ఒక ఆత్మ ఉంటుంది. సాంకేతిక పదంలా దానికో పారిభాషిక పదం ఉంది. దాని పేరు చితి. మగ్డొగల్ లెక్క ప్రకారం అది ఒక సమూహం యొక్క సహజ అంతర్లీన ప్రకృతి. వ్యక్తుల సమూహం ప్రతిదానికి ఒక అంతర్లీన ప్రకృతి ఉంటుంది.

అలాగే ప్రతి సమాజం కూడా ఒక అంతర్లీన ప్రకృతిని కలిగి ఉంటుంది. అది చారిత్రిక పరిస్థితుల ఫలితంగా కాక పుట్టుకతోనే ఉంటుంది. మనిషి ఆత్మతో పుడతాడు. మనిషి వ్యక్తిత్వం, ఆత్మ, గుణం అన్నీ ఒకదానితో మరొకటి వేరైనవి. వ్యక్తి ఆలోచనల, చర్యల, ముద్రల సంచిత ఫలితం వ్యక్తిత్వం. కాని ఈ చరిత్రతో ఆత్మ ప్రభావితం కాదు. అలాగే జాతీయ సంస్కృతి కూడా చారిత్రిక కారణాలు, పరిస్థితుల వల్ల నిరంతరం మారుతూ గొప్పదవుతూ ఉంటుంది. సమాజ చరిత్ర, సాంగత్యం, ప్రయత్నాలతో వచ్చిన మంచి, మెచ్చదగినవి అన్నీ సంస్కృతిలో కలుస్తాయి. కాని ఇవేవీ చితిలో కలవవు. జాతికి ప్రారంభం నుండీ పునాది, కేంద్రం చితి. సాంస్కృతికంగా జాతి ముందుకు సాగవలసిన దిశను చితి నిర్ణయిస్తుంది. చితికి అనుగుణంగా ఉన్నవన్నీ సంస్కృతిలో చేరతాయి. ■



జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. – స్వామి వివేకానంద

సంస్మరణ

## స్వామి వివేకానంద:

# భారత ఆధ్యాత్మిక ప్రతీక

**జనవరి 12న స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పాఠకుల కోసం ప్రత్యేక వ్యాసం**

స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్రనాథ్ దత్త. ఆయన 1863 జనవరి 12న కోల్‌కత్తాలో జన్మించారు. యువకుడిగా ఉన్నప్పుడు నరేంద్రనాథ్‌కు దేవుడి అస్తిత్వానికి సంబంధించిన ప్రశ్నలు, అనుమానాలు తలెత్తాయి. ఆ సమయంలో ఆయన ఇంగ్లీషు ప్రొఫెసర్ రామకృష్ణ గురించి విన్నారు. 1881 నవంబర్‌లో నరేంద్ర దక్షిణేశ్వర్‌లోని కాళికా దేవాలయంలో ఉంటున్న రామకృష్ణను కలుసుకున్నారు. తన మదిలో తొలుస్తున్న అనుమానాన్ని రామకృష్ణకు నివేదించారు. ఇదే ప్రశ్నను ఆయన అనేక మందిని అడిగినా సంతృప్తికరమైన సమాధానం రాలేదు. “అయ్యా మీరు దేవుడిని చూశారా?” అని నరేంద్ర అడిగారు. రామకృష్ణ క్షణం ఆలస్యం చేయకుండా “చూశాను. నిన్ను ఎంత స్పష్టంగా చూడగలిగానో అంతే స్పష్టంగా భగవంతుడిని చూశాను. అయితే ఇంతకైనా మిక్కుటమైన అర్థంలో చూశాను” అని సమాధానమిచ్చారు. నరేంద్రుడిలో ఉన్న అనుమానాలను తీర్చిన రామకృష్ణ ఆయనకు గురవయ్యారు. అప్పటి నుంచి నరేంద్ర తరచుగా దక్షిణేశ్వర్ వెళ్లేవారు. అక్కడ రామకృష్ణ భక్తులను అనేక మందిని కలుసుకున్నారు. వారందరూ నరేంద్రుడికి సన్నిహిత మిత్రులయ్యారు.

ఆ తర్వాత కొన్ని సంవత్సరాలకు జరిగిన రెండు సంఘటనలు నరేంద్రుడిని చాలా కలత పెట్టాయి. ఒకటి 1884లో ఆయన తండ్రి హఠాన్మరణం. తండ్రి మరణంతో ఆ కుటుంబం పేదరికంలో కూరుకుపోయింది. తల్లి, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ల బాధ్యత నరేంద్రుడు తీసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత రామకృష్ణకు గొంతు కాన్సర్ సోకింది.

పేదరికంలో ఉన్నా, ఉద్యోగం వెతుక్కోలేక పోయినా రామకృష్ణ శిశ్య బృందానికి నరేంద్రుడు నాయకుడిగా చేరి దేశమంతటా తిరిగారు. ప్రజలు నిరుపేదలుగా, వెనుకబడి ఉండడం ఆయనను తీవ్రంగా కలచి వేసింది. ప్రజలను నిర్లక్ష్యం చేయడమే భారత్ పతనానికి



కారణమని బాహాటంగా చెప్పిన మొట్టమొదటి అధ్యాత్మికవేత్త స్వామి వివేకానందుడే. ఆకలితో అలమటిస్తున్న కోట్లాది మందికి ఆహారం, ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చడం తక్షణ కర్తవ్యమని వివేకానందుడు భావించారు. అందుకోసం వారికి మెరుగైన వ్యవసాయ పద్ధతులు, గ్రామీణ పరిశ్రమలు మొదలైనవాటి గురించి తెలియజెప్పాలని అనుకున్నారు. ఈ సందర్భంలోనే పేదరికానికి కారణం ఏమిటో గ్రహించారు. శతాబ్దాల తరబడి అణగారిపోయి ఉన్నందువల్ల తమ పరిస్థితిని మెరుగుపరచుకోగల సామర్థ్యం తమకు ఉందని ప్రజలు గుర్తించలేకపోయారని వివేకానాందుడు గ్రహించారు. ప్రజలలో విశ్వాసం కల్పించడమే ప్రథమ కర్తవ్యం అనుకున్నారు. వారికి స్ఫూర్తి కలిగించే సందేశం ఇవ్వాలనుకున్నారు. ఆత్మ అన్న భావనలో వివేకానందుడికి ఈ సమస్యకు పరిష్కారం కనిపించింది. ఆత్మ దైవత్వం గలదని వేదాంతం తెలియజేస్తుంది. ఇదే భారత ప్రాచీన మత సిద్ధాంతం. ప్రజలు మతాన్ని అంటిపెట్టుకుని ఉన్నప్పటికీ వారి జీవితానికి ఉపయోగపడే వేదాంతం గురించి దానిని నిజ జీవితంలో ఎలా అన్వయించుకోవాలో చెప్పలేదని వివేకానందుడు చెప్పేవారు. అందువల్ల ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవడానికి లౌకిక (సెక్యులర్) జ్ఞానం, తమ మీద తమకు విశ్వాసం కలిగించడానికి ఆధ్యాత్మిక జ్ఞానం, నైతిక జ్ఞానం ప్రజానీకానికి అవసరమని భావించారు. అయితే ప్రజలకు ఈ జ్ఞానాన్ని ఎలా కలిగించాలన్నదే ప్రశ్న. విద్య ద్వారానే ఇది సాధ్యం అని వివేకానందుడు నిర్ణయానికి వచ్చారు. ప్రపంచ మత సమ్మేళనంలో 1893 సెప్టెంబర్‌లో ఆయన చేసిన ప్రసంగాలు ఆయనను ‘దైవిక శక్తి గల మహా వక్తగా’, ‘పశ్చిమ దేశాలకు భారతీయ వివేకాన్ని అందించిన వ్యక్తిగా” ప్రసిద్ధి చెందారు.

దేశవ్యాప్తంగా అనేక చోట్ల ఉపన్యాసాలతో తన సందేశాన్ని అందించారు. ప్రజలలో దార్మిక చైతన్యం కలిగించారు. తమ సాంస్కృతిక వారసత్వ గొప్పతనాన్ని తెలుసుకునేలా చేశారు. హిందూమతంలోని వివిధ శాఖల మౌలిక అంశాల ఆధారంగా వారిని ఐక్యం చేయడానికి ప్రయత్నించారు. చదువుకున్న వారు అణగారిన వర్గాల స్థితిపై ఆలోచించేలా చేశారు. ఆచరణాత్మక వేదాంతం ద్వారా ప్రజల అభ్యున్నతికి ఎలా పాటుపడవచ్చో తెలియ జెప్పారు.

### రామకృష్ణ మిషన్ ఏర్పాటు

కోల్‌కత్తాకు తిరిగి వచ్చిన తర్వాత స్వామీ వివేకానంద తన జీవితంలోని మరో మహత్తర మైన లక్ష్యాన్ని సాధించారు. 1897 మేలో ఆయన రామకృష్ణ మిషన్ స్థాపించారు. ఆ సంస్థ ద్వారా సన్యాసులు, సామాన్యులు ఆచరణాత్మక వేదాంతాన్ని ప్రచారం చేస్తున్నారు. సంఘ సేవ చేపడుతారు. భూకంపాలు, వరదల వంటి ప్రకృతి విపత్తులు ఎదురైనప్పుడు సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపడుతారు. ఈ కార్యక్రమాలు దేశంలోని వివిధ ప్రాంతాలలో, ఇతర దేశాల్లో కూడా కొనసాగుతాయి. వివేకానందుడి జీవితం, సందేశంతో పశ్చిమ దేశాల్లో చాలామంది ప్రభావితులయ్యారు. కొంత మంది శిశ్యు లయ్యారు. పార్టిలో సోదరి నివేదిత ప్రసిద్దిగాంచినది మరి కొంత మంది మిత్రులయ్యారు. స్వామీజీకి దేశంలో కూడా చాలా మంది శిశ్యులు ఉన్నారు. వారిలో కొంత మంది రామకృష్ణ మఠంలో చేరి సన్యాసం స్వీకరించారు.

**–జనసందేశ్ ప్రతినిధి**




# తర్కానికి అందని సంకుచిత విమర్శలు

గుజరాత్ ఎన్నికల సమయం నుంచి దేశంలో బిజెపి పైనా, నరేంద్ర మోదీ పైన జరుగుతున్న విష ప్రచారం, తీవ్ర విమర్శలు, అదే సమయంలో దేశంలో జరుగుతున్న వివిధ పరిణామాలకు సంబంధించి కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు, ఒక వర్గం మీడియా, స్వయం ప్రకటిత మేధావులు, విమర్శకులు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాల పరంపర, విశ్లేషణా చతురత చూస్తుంటే విస్మయం కలుగుతోంది. గుజరాత్ ఎన్నికల ప్రచారంలో వాగ్బాణాలు మొదలుకొని, లాలూ ప్రసాద్‌పై కోర్టు తీర్పు వరకు, కాదేదీ బురద జల్లడానికి అనర్హం అన్న విధంగా ప్రవర్తిస్తున్న వ్యక్తుల, సంస్థల వ్యవహారశైలి.. సమకాలీన రాజకీయాల్లో ఇష్టంలేని వారి పట్ల వ్యవహరించే వికృత, విశృంఖల విన్యాసాలను కళ్ళకు కడుతుంది.

2జి స్పెక్ట్రమ్ కేసులో పాటియాలా హౌస్ కోర్టు తీర్పు కచ్చితంగా దేశంలోని అత్యున్నత దర్యాప్తు సంస్థ పనితీరును తప్పు పట్టే విధంగానే ఉంది. దేశ ఖజానాకు ఇంచుమించు లక్షన్నర కోట్లకు పైగా నష్టం కలిగించిన వ్యవహారాన్ని పకడ్బందీగా దర్యాప్తు జరిపి దోషులను శిక్షించగలిగేలా నేరాన్ని రుజువు చేయలేక పోవడం నిజంగానే భారత ప్రజల్ని నిరాశపరిచింది. కోర్టు తీర్పు రాగానే రాజా, కనిమొళి కంటే ఎక్కువగా సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పెద్దలు, కుంభకోణాల విషయంలో ఎంత ఆత్మన్యూనతా భావనలో ఉన్నారో చెప్పకనే చెపుతుంది. ఇది ట్రయిల్ కోర్టు తీర్పు మాత్రమే, ఇంకా న్యాయ వ్యవస్థలో మరిన్ని మెట్లు ఉన్నాయనే విషయాన్ని సావకాశంగా మర్చిపోవడం వారి అల్ప సంతోషానికి నిదర్శనం.

కుంభకోణమే లేకపోతే విషయం వెలుగులోకి వచ్చిన తర్వాత సుప్రీంకోర్టు 122 లైసెన్సులు రద్దు చేసిందెందుకు అనే విషయంపై కాంగ్రెస్, ఇతర పక్షాలు సమాధానం చెప్పాలి. ఆ తర్వాత సదరు వనరులను వేలం వేస్తే దేశ ఖజానాకు లక్షన్నర కోట్లకు పైగా నిధులు సమకూరిన విషయం కూడా గుర్తుంచుకోవాలి. మోదీపై విష ప్రచార బాధ్యతలు మోసే వారికి ఆయనపై ప్రేమ ఉండే అవకాశం లేదు కానీ, కనీసం దేశం పైనైనా ప్రేమ ఉండకపోవడం విచారకరం. ఎందుకంటే స్పష్టంగా అనేక లోటుపాట్లు, ఆర్థిక అవకతవకలు ఉన్నా.. సాక్ష్యాధారాలతో నిరూపించలేక పోయారు అనే ఒకే ఒక కారణం చేత అసలు కుంభకోణమే లేదన్నట్లు ప్రచారం చేయడం దేశానికి నష్టం కలిగించే విషయమే. కుంభకోణం జరిగింది, బిజెపి ఇతర పక్షాలు దాన్ని వెలుగులోకి తెస్తే కేసు పెట్టింది, చార్జ్‌షీట్ వేసింది కాంగ్రెస్

> **కుంభకోణమే లేకపోతే విషయం వెలుగులోకి వచ్చిన తర్వాత సుప్రీంకోర్టు 122 లైసెన్సులు రద్దు చేసిందెందుకు అనే విషయంపై కాంగ్రెస్, ఇతర పక్షాలు సమాధానం చెప్పాలి. ఆ తర్వాత సదరు వనరులను వేలం వేస్తే దేశ ఖజానాకు లక్షన్నర కోట్లకు పైగా నిధులు సమకూరిన విషయం కూడా గుర్తుంచుకోవాలి. మోదీపై విష ప్రచార బాధ్యతలు మోసే వారికి దేశం పైనైనా ప్రేమ ఉండకపోవడం విచారకరం.**

హయాంలో. కేసును నీరు గార్చాలని ప్రయత్నం జరిగింది కాంగ్రెస్ ద్వారా, కానీ తీర్పు వెలువడిన తర్వాత నిందించేది మోదీ ప్రభుత్వాన్ని.. ఇదెక్కడి తర్కమో అర్థం కాదు. సీబీఐని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని అపవాదులు వేస్తున్న కొందరు నాయకులు లాలూపై కోర్టు తీర్పు వెలువడగానే స్వరం మార్చి కొత్త రాగాలాపన మొదలు పెట్టారు. డీఎంకె నాయకులపై కేసు తీర్పు విషయంలో ఒకవైపు సంబరాలు చేసుకుంటూనే మరోవైపు ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరించిన పెద్దలకు, లాలూ ప్రసాద్ కేసు తీర్పు మాత్రం మోదీ ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణిగా కనపడుతుంది. డీఎంకెకి ఒక న్యాయం, లాలూకు ఒక న్యాయమా అంటున్నారు. అసలు లాలూ పరిపాలనంతా కుంభకోణాల నిలయం అని తెలిసి, కోర్టులు తప్పుపట్టిన తర్వాత కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఆయన అవినీతిని మోస్తున్నది కాంగ్రెస్. అసలు దేశంలోని న్యాయ వ్యవస్థనంతా మోదీనే నడిపిస్తున్నట్లు, ప్రతి తీర్పు మోదీ కనుసన్నల్లోనే వస్తున్నట్లు ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించాలనే వాళ్ళను ఏమనాలి?



శ్రీధర్‌రెడ్డి రావుల
బిజెపి తెలంగాణ అధికార ప్రతినిధి

ఇక గుజరాత్ ఎన్నికల ఫలితాల విషయానికొస్తే మోదీ ప్రభ తగ్గిందని చౌకబారు ప్రచారం చేసే వారికి కొదువలేదు. ఓట్ల శాతం పెరిగింది కదా, బిజెపికి కాంగ్రెస్‌కు తేడా పెద్దగా ఏం తగ్గలేదు కదా అంటే జవాబుండదు. లేని కుంభకోణాల గురించి ఎంత అరచి గీపెట్టినా గుజరాత్ ప్రజలు పట్టించుకోలేదు. హిమాచల్‌ప్రదేశ్ ఫలితాల గురించి మాట్లాడాల్సొస్తే, అక్కడ కాంగ్రెస్‌పై ప్రభుత్వ వ్యతిరేకత ఉందనీ, ఐదేళ్ల తర్వాత అది సహజమంటారు. మరి బిజెపి ఇరవై రెండేళ్ల పాలన తర్వాత ఆ మాత్రం సీట్లు తగ్గడం కూడా సహజమే అన్న లాజిక్ మాత్రం అసహజంగా మర్చిపోతారు. గజినీ వారసులు కదా.

గుజరాత్‌లో కులాల కుంపట్లు రాజేసింది కాంగ్రెస్. మోదీ గుడికి వెళ్తే మతోన్మాదం అన్న కుహనా సెక్యులర్ వాదులందరికి రాహుల్ గుజరాత్‌లో ఎన్ని గుళ్ళు తిరిగారో, ఎన్ని పూజలు చేసారో, తెలిసే ఉంటుందను కుంటాను. ఇరవై రెండేళ్ల పాలన తర్వాత కూడా గుజరాత్ ప్రజలకు మోదీ పట్ల చెక్కు చెదరని విశ్వాసాన్ని చూసైనా ఆత్మశోధన చేసుకోవాల్సిన కాంగ్రెస్, సదరు వర్గాలు ఆ ప్రయత్నం చేయకపోగా విష ప్రచార పరంపరకు మరింత పదును పెడుతున్నారనేది పై విషయాలను పరిశీలిస్తే అవగతమవుతుంది. ఇప్పటికైనా ఈ నిత్య విమర్శనాకారులు సంకుచిత ప్రచారాలను మానుకొని జాతి హితం కోసం నిర్మాణాత్మక పద్ధతుల్లో వ్యవహరిస్తే అందరికీ మంచిది.■



పరోపకారమే పుణ్యం, పర పీడనమే పాపం. – శ్రీ విద్యా ప్రకాశనందగిరి స్వామి

ముఖాముఖి

# మోదీ విధానాలూ, కార్యక్రమాలే మా ప్రచారాంశం



**నరేద్ర మోదీ ప్రభుత్వం అభివృద్ధి మీదే ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తుందని బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా స్పష్టం చేశారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ముందున్న రామ జన్మ భూమి వివాదాన్ని సాగదీయడం మంచిది కాదని అభిప్రాయపడ్డారు. గుజరాత్‌లో ఓడిపోయి కూడా కాంగ్రెస్ దాన్నొక విజయంగా చిత్రీకరించే ప్రయత్నం చేయడాన్ని ఎద్దేవా చేశారు. ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా అనేక అంశాలపై తన అభిప్రాయాలు వెల్లడించారు.**

**ప్ర: మీరు గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రెండింటిలోనూ విజయం సాధించారు. కాని గుజరాత్‌లో సీట్ల సంఖ్య తగ్గింది. ప్రతిపక్షం దీన్ని తమ విజయంగా చిత్రిస్తోంది. అమిత్ షా 150 సీట్లు సాధిస్తామని ప్రకటించారని ప్రతిపక్షాలు గుర్తుచేస్తున్నాయి.?**

**జ:** ఎవరైనా ఎన్నికల్లో ఓడిపోయి, దాన్ని విజయంగా భావిస్తే మాకేమీ సమస్య లేదు. రెండు రాష్ట్రాల్లోనూ మేము ప్రభుత్వాలను ఏర్పాటు చేశాం. గుజరాత్‌లో పూర్తి మెజారిటీ, హిమాచల్‌లో మూడింట రెండువంతుల మెజారిటీ సాధించాం. ఏదైనా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వారు 49 శాతం ఓట్లు సాధించి ఎన్నేళ్ళు అయిందో ఓటమిలో విజయాన్ని చూసేవారిని అడగండి. ఇది గుజరాత్ ఎన్నికల్లో బిజెపి సాధించిన ఓట్ల శాతం. ఒక విధంగా ఇది రికార్డు. నేను పార్టీకి 150 సీట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించాను. అది సాధ్యమేనని భావించాను. కానీ పచ్చి కులవాదాన్ని ప్రేరేపించడం, రకరకాల డిమాండ్లు చేస్తూ ఆందోళనలను రెచ్చగొట్టడం, కాంగ్రెస్ దాన్ని ఓట్లుగా మార్చుకున్న తీరు మాకు ప్రతికూలంగా మారింది. పైగా కాంగ్రెస్ తన ప్రచారంలో దిగజారిపోయింది. అబద్ధపు వాట్సాప్ సందేశాలు, తప్పుడు స్క్రీన్ షాట్లు, ప్రసంగాల వక్రీకరణ వంటి విష ప్రచార వ్యూహాలు కూడా మాకు వ్యతిరేకంగా ప్రభావం చూపాయి. ఇంత దారుణ పరిస్థితులు ఎప్పుడూ లేవు. నేను 1985 నుంచి ఎన్నికలు చూస్తున్నాను గాని ఇటువంటి ప్రయోగాలు ఎన్నడూ చూడలేదు.

మీరు గనుక ఓట్ల వివరాలు పరిశీలిస్తే మాకు ఎక్కువ ఓట్లు వచ్చిన విషయం స్పష్టమవుతుంది. ఓట్ల శాతం హిమాచల్ కంటే గుజరాత్‌లో ఎక్కువగా ఉన్నా సీట్లు మాత్రం తక్కువ వచ్చాయి. ఇది వాస్తవం. నేను దీని నుంచి పారిపోవడం లేదు.

**ప్ర: సాధారణంగా 8 శాతం ఓట్లు తేడా ఉంటే సీట్లు ఎక్కువ రావాలి. కానీ అలా ఎందుకు జరగలేదు?**

**జ:** కొన్ని సీట్లు చాలా స్వల్ప మెజారిటీతో చేజారి పోయాయి. నేను మళ్ళీ చెబుతున్నాను, ఎన్నికలకు ముందు నెల రోజుల వ్యవధిలో జరిగిన తప్పుడు ప్రచారాలు ప్రభావం చూపాయి.

**ప్ర: రైతులలో కనిపిస్తున్న ఆగ్రహాన్ని చూస్తే వారి డిమాండ్లు నెరవేర్చే విషయంలో పొరపాటు చేసినట్లు మీకు అనిపించడం లేదా?**

**జ:** కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలతో సహా చాలా రాష్ట్రాల్లో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. చాలా చోట్ల రైతుల డిమాండ్లు ప్రధానంగా నీళ్ళు, విద్యుత్తుకు సంబంధించినవే. గుజరాత్‌లో అమలు జరుగుతున్న పథకాల పుణ్యమా అని చేలకు నీళ్ళు అందుతున్నాయి, ఉత్పాదకత కూడా పెరిగింది. దాంతో ఉత్పత్తి పెరిగి ధరలు తగ్గాయి. మేము దీనిపై అధ్యయనం చేసి పరిష్కారం కనుగొంటాం.

**ప్ర: కర్నాటక, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరగబోయే ఎన్నికల్లో కూడా రైతు సమస్యలు ప్రధాన పాత్ర వహించే అవకాశం ఉంది కదా?**

**జ:** మధ్య ప్రదేశ్, చివరికి చత్తీస్‌గడ్ కూడా వ్యవసాయం విషయంలో మంచి ప్రగతి సాధించాయి. అయినా కూడా గుజరాత్ అనుభవం మాకు మార్గదర్శకమవుతుంది.

**ప్ర: కొన్ని సంస్థలు, రాజకీయ పార్టీలు మోదీ ప్రభుత్వం రైతులకు పెద్దగా ఏమీ చేయలేదని వాదిస్తున్నాయి?**

**జ:** ఇటువంటి ప్రచారం పెద్దగా ప్రభావం చూపుతుందని నేను భావించడం లేదు. నిజానికి రైతుల సమస్యలకు పరిష్కారాలు కనుగొన్నాం. ఈ సారి పంటలు దాదాపు మార్కెట్లకు వచ్చే సమయంలోనే ఎన్నికలు వచ్చాయి. గతంలో

ఎంత చదివామన్నది కాదు, ఆ చదువు ఎంత సంస్కారం నేర్పిందనేదే ముఖ్యం. - వివేకానంద

మేము రైతులకు సహాయం అందించాం గాని ఈ సారి ఎన్నికల నియమావళి అడ్డువచ్చింది.

**ప్ర: గుజరాత్ నమూనా అసలు రంగు ప్రజలకు తెలిసిపోయిందని రాహుల్ గాంధి అన్నారు...?**

**జ:** పదేళ్ళ పాటు 10 శాతం వృద్ధి రేటు సాధించిన రాష్ట్రం, లేదా దేశం ఎక్కడుందో చెప్పండి. బిజెపి పాలిత రాష్ట్రాలు కాక గ్రామాల్లో 24 గంటల కరెంటు ఏ రాష్ట్రంలో ఇస్తున్నారో చెప్పండి. అలాగే 99 శాతం మంది పిల్లలు ప్రాథమిక విద్య పూర్తి చేసిన రాష్ట్రం, డ్రాపవుట్ (బడి మానేసే పిల్లల శాతం) 3 శాతం కంటే తక్కువ ఉన్న రాష్ట్రం పేరు చెప్పండి. భూగర్భ జలాలు 22 అడుగులు పెరిగిన రాష్ట్రం, సాగు విస్తీర్ణం 3.6 రెట్లు పెరిగిన రాష్ట్రం, ఏడాదికి ఒక పంటతో సరిపెట్టుకున్న రైతులు ఇప్పుడు మూడు పంటలు పండిస్తున్న రాష్ట్రం ఏదో చెప్పండి. 2007 నుంచి 2017 వరకు రాష్ట్రంలో కర్ఫ్యూ విధించిన సందర్భాలు దాదాపు లేనేలేవు. నీళ్ళ సరఫరాకు ట్యాంకర్ల వాడకం లేదు. 80 శాతం ఇళ్ళకు నల్లాల ద్వారానే నీటి సరఫరా జరుగుతుంది. 96 శాతం గ్రామాలకు రోడ్డు సదుపాయం ఉంది. రాష్ట్రమంతటా బడి భావనలను విస్తరించారు. సగటున తొమ్మిది నిమిషాల్లో 108 అత్యవసర అంబులెన్సు సర్వీసు బాధితుల దగ్గరకు చేరుకుంటుంది.

రాహుల్ గాంధీ నిలబడి మీడియా ప్రశ్నలకు జవాబిచ్చిన చోటు ఒకప్పుడు ఒక మురికి ప్రదేశం. ఒక నాలా. అక్కడ రాజకీయ ప్రదర్శనలు జరుగుతూ ఉండేవి. ఇప్పుడు అక్కడ పుష్కలంగా నీళ్ళు ఉన్నాయి. మోదీజీ అక్కడే తన సీప్లేన్‌లో దిగారు. ఎన్నికల సమయంలో విమర్శలు చేయడంలో తప్పులేదు. కానీ అంకెలు చెప్పే వాస్తవాలను కాదనలేరు. ప్రజల తీర్పు విషయంలో ఎటువంటి అస్పష్టత లేదు.


గుజరాత్‌లో 13 వేల బడుల్ని మూసివేశారని రాహుల్ గాంధి చెబుతున్నారు. అప్పుడు మా పార్టీ అధికార ప్రతినిధి ఆ బడుల జాబితా ఇవ్వమని కాంగ్రెస్ అధినేతను కోరారు. ఏది ఆ జాబితా? దానికి జవాబు లేదు. మూసేసినట్టు చెబుతున్న బడుల జాబితాను అడగాల్సిన బాధ్యతా మీ మీడియాకు కూడా ఉంది.

**ప్ర: అభివృద్ధి ఫలాలు అందరికీ అందలేదనే విమర్శ ఉంది?**

**జ:** గత పదేళ్ళలో ఉపాధి, ఉద్యోగ కల్పనలో గుజరాత్ దేశంలోనే ముందుంది.

**ప్ర: మీరు గమనిస్తే 2002 నుంచి ఓట్లు పెరిగినా మీకు సీట్లు తగ్గుతున్నాయి.?**

**జ:** మమ్మల్ని ఓడించడానికి జరుగుతూ వస్తున్న ప్రయత్నాలను చూడండి. అవి ప్రభావం చూపాయి. కాని ఓట్ల శాతమే చెబుతోంది, ప్రజాభీష్టం ఏమిటో. 49.1 శాతం ఓట్లు అంటే మాటలు కాదు, ఇది పూర్తిగా బిజెపికి



**ప్ర: గుజరాత్‌లో సీట్లు తగ్గినా రాబోయే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలే మీ ప్రధాన ప్రచారాంశాలుగా ఉంటాయా?**

**జ: తప్పకుండా. మేము ఒక్క గుజరాత్‌లోనే కాదు, మిగతా చోట్ల కూడా మేము వీటి కారణంగానే ఎన్నికల్లో గెలిచాం. మేము మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్‌లో (ఎస్‌పితో కలిపి) మేము కాంగ్రెస్‌ను ఓడించాం. గోవాలో తిరిగి అధికారం లోకి వచ్చాం.**

అనుకూలంగా ప్రజలు ఇచ్చిన తీర్పు. ఇది బిజెపి వ్యతిరేక తీర్పు అని వక్రభాష్యాలు చెప్పడానికి వీళ్ళకి ఎంత సాహసం! 2014 తర్వాత కాంగ్రెస్ పంజాబ్‌లో తప్ప ఎక్కడా గెలవలేదు. అలాగే మేము ఢిల్లీ, పంజాబ్, బీహార్‌లలో తప్ప ఎక్కడా ఓడిపోలేదు. ఇక్కడ కూడా మాకు ఓట్లు పెరిగాయి.

**ప్ర: మరి ఈ ఎన్నికల సందేశం ఏమిటని మీ అభిప్రాయం?**

**జ:** ఇది కులం, వారసత్వ రాజకీయాలు, సంతుష్టీకరణ రాజకీయాలపై అభివృద్ధి, మోదీ పట్ల ప్రజల విశ్వాసం సాధించిన విజయం. నీతిలేని రాజకీయాలను ప్రజలు తిరస్కరించారు. 2019లో మా విజయానికి ఈ ఎన్నికల ఫలితాలు మార్గాన్ని సుగమం చేశాయి.

**ప్ర: గుజరాత్‌లో సీట్లు తగ్గినా రాబోయే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలే మీ ప్రధాన ప్రచారాంశాలుగా ఉంటాయా?**

**జ:** తప్పకుండా. మేము ఒక్క గుజరాత్‌లోనే కాదు, మిగతా చోట్ల కూడా మేము వీటి కారణంగానే ఎన్నికల్లో గెలిచాం. మేము మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్‌లో (ఎస్‌పితో కలిపి) మేము కాంగ్రెస్‌ను ఓడించాం. గోవాలో తిరిగి అధికారంలోకి వచ్చాం.

**ప్ర: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మీ పార్టీకి పెద్ద సమస్య కావచ్చని ఎన్నికల ప్రచార సమయంలో అనిపించింది. కాని గతంలో జీఎస్టీకి వ్యతిరేకంగా ఆందోళనలు జరిగిన సూరత్ లాంటి చోట్ల మీ ఓట్లు, సీట్లు భద్రంగానే ఉన్నాయి?**

**జ:** సూరత్‌లో కేవలం వ్యాపారులే కాదు, పెద్ద సంఖ్యలో పాటిదార్లు కూడా ఉన్నారు. బిజెపి అక్కడ మంచి పనితీరు కనబరిచింది. జీఎస్టీ ప్రపంచంలోనే అతిపెద్ద అమ్మకం పన్ను సంస్కరణ. అనేక ఇతర దేశాల్లో కూడా జీఎస్టీ ఉంది కాని మన ప్రయత్నానికి సాటి వచ్చే సంస్కరణ ఎక్కడా లేదు. దాదాపు 15 ఇతర పన్నులను విలీనం చేశారు. ఇంత పెద్ద సంస్కరణకు మొదట్లో కొన్ని ఒడిదుడుకులు తప్పవు. జీఎస్టీని ప్రవేశపెట్టిన 90 రోజుల్లోనే ప్రభుత్వం సంబంధిత వర్గాల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమస్యల జాబితా ఒకదాన్ని రూపొందించి నిబంధనల్లో మార్పులు చేపట్టింది. 2019 ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో జీఎస్టీ చట్టంలో అవసరమైన సవరణలు చేపడతాం. ఈ దిద్దుబాటు ప్రక్రియ ఇంకో 6–8 నెలలు పడుతుంది. ఆ తరువాత జీఎస్టీ ప్రజాదరణ పొందిన చట్టం అవుతుంది. దేశానికి చాలా మేలు జరుగుతుంది.

**ప్ర: ప్రతిపాదనలో ఉన్న జీఎస్టీ మార్పులు ఏమిటి?**

**జ:** అవి పరిశీలనలో ఉన్నాయి. రాష్ట్రాలు కోల్పోయిన ఆదాయాన్ని భర్తీ చేసే ఆర్డినెన్స్‌ను ఈ సమావేశాల్లోనే పార్లమెంటుకు



జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. – స్వామి వివేకానంద

తీసుకువస్తున్నాం.

**ప్ర: గుజరాత్‌లో బిజెపి గెలవడంతో ఒక ఎన్నికల అంశంగా జీఎస్టీ పని అయిపోయినట్టేనని భావిస్తున్నారా?**

**జ:** వారికి (ప్రతిపక్షానికి) ఏ సమస్యా దొరక్కపోతే మళ్ళీ జీఎస్టీ రాగాన్ని ఎత్తుకోవచ్చు. కాని జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత కూడా మేము అనేక పురపాలక సంఘాల (మునిసిపల్) ఎన్నికల్లో గెలిచాం. జీఎస్టీ వంటి అంశాల విషయంలో పట్టణ ప్రాంతాల్లో ప్రభావం కనిపించాలి. కానీ అదేమీ కనిపించలేదు. యుపి, మహారాష్ట్రలో వ్యాపార వర్గం చాలా పెద్దదే ఉంటుంది. గుజరాత్‌లో కూడా. ఈ రాష్ట్రాలన్నిటిలోనూ మేము మునిసిపల్ ఎన్నికల్లో గెలిచాం.

**ప్ర: రానున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మీ పార్టీకి అనిశ్చితంగా కనిపిస్తూ ఉండవచ్చు కదా?**

**జ:** అటువంటిదేమీ లేదు. కర్ణాటకలో ఇంతకుముందు మా పార్టీయే అధికారంలో ఉంది. నేను ఈశాన్యంలో త్రిపురలో తిరుగుతున్నాను. అక్కడ 80 శాతానికిపైగా నియోజకవర్గాల్లో బూత్ కమిటీలు ఏర్పాటు చేశాం. మేము అక్కడ ప్రజల్లో తిరుగుతున్నాం, మంచి ఫలితాలు సాధిస్తాం.

**ప్ర: రాష్ట్రానికి ప్రత్యేకంగా జెండా వంటి గుర్తింపు రాజకీయాలు కర్ణాటకలో తెరపైకి వస్తున్నాయి?**

**జ:** కర్ణాటకకు వెళ్ళివస్తూ ఉన్నాను. అక్కడ ప్రభుత్వ వ్యతిరేకత బలంగా ఉంది. మేము గెలవబోతున్నాం.

**ప్ర: అలాగే ఎంపీ, రాజస్థాన్, చత్తీస్‌గడ్‌లలో కూడా మీకు ప్రభుత్వ వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం ఉంది కదా?**

**జ:** మధ్యప్రదేశ్, చత్తీస్‌గడ్‌లలో మేము అనేకసార్లు గెలిచాం. మా ముఖ్యమంత్రులు మంచి పనితీరు కనబరిచారు. రాజస్థాన్‌లో వసుంధర రాజే చాలా కష్టపడుతున్నారు. ఈ మూడు రాష్ట్రాల్లో బిజెపిదే పైచేయిగా ఉంది.

**ప్ర: 2019 ఎన్నికలకు సంబంధించి మీరేమైనా రాజకీయ లక్ష్యాలు నిర్దేశించుకున్నారా?**

**జ:** 2019లో నరేంద్ర మోదీ నాయకత్వంలో మేము పెద్ద మెజారిటీతో తిరిగి అధికారంలోకి వచ్చి ఎన్డీఏ-బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం.


**ప్ర: మీకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ ఒకతాటిమీదకు వచ్చే అవకాశం ఉందనుకుంటున్నారా?**

**జ:** వాళ్లకు ఏమి కావాలో వాళ్ళే నిర్ణయించుకుంటారు. మేము మాత్రం అన్నిటికీ సిద్ధంగా ఉన్నాం.

**ప్ర: ఉద్యోగాల వృద్ధి రేటు ఆందోళన కలిగిస్తోంది, బిజెపికి మద్దతు ఇచ్చిన యువతలో అసహనం పెరుగుతోంది?**

**జ:** మీరు ఉద్యోగాల గురించి మాట్లాడుతున్నారా లేక ఉపాధి గురించా? ఉపాధి కల్పన విషయంలో మేము చాలా చేశాం. మన లాంటి పెద్ద దేశానికి ఉద్యోగాలు ఒక్కటే మార్గం కాదు. స్టార్టప్, స్టాండప్ పథకాలు, ముద్ర యోజన ద్వారా ఉపాధి కల్పనకు మా

**ప్ర: ఒక ప్రచారాస్త్రంగా 'గుజరాత్ నమూనా' కాలం తీరిపోయింది కనుక బిజెపి ఇక రామ మందిరం వంటి హిందుత్వ అంశాలపై దృష్టి సారిస్తుందన్న అభిప్రాయం వినిపిస్తోంది?**



**జ: దయచేసి ఒకటి అర్థం చేసుకోండి, మేము దేన్నీ ప్రజల నుంచి దాచిపెట్టలేదు. వివాదాస్పద కట్టడం కూల్చివేత జరిగిన తరువాత మేము ప్రతి ఎన్నికల మేనిఫెస్టోలోను రామాలయాన్ని ప్రస్తావించాం. వంట గ్యాస్‌ను పేదలకు అందుబాటులోకి తీసుకు రావడం, రామ మందిర నిర్మాణం ఒకదాని కొకటి వ్యతిరేకం కాదు. రెండూ జరగవచ్చు.**

ప్రభుత్వం చాలా కృషి చేసింది. మీరు గనుక బయట తిరిగితే ఈ పథకాల లబ్ధిదారులు మీకు తారస పడతారు. మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడానికి మేము ప్రత్యామ్నాయాలు సృష్టించాం.

**ప్ర: పెద్ద నోట్ల రద్దు, వస్తు, సేవల పన్ను వంటి అంశాలపై ప్రజలు చాలా వరకు మిమ్మల్ని బలపరిచారు. అందుకు ప్రతిఫలంగా ప్రజలకు బహుమానం లేదా ఊరట కల్పించే సమయం వచ్చిందని భావిస్తున్నారా?**

**జ:** కేవలం కొందరి అభిప్రాయాల ఆధారంగా ఆలోచించ వద్దు. ఉజ్వల పథకం ద్వారా మూడు కోట్ల మంది మహిళలకు పొగ పొయ్యిల నుంచి విముక్తి కల్పించాం. తొమ్మిది కోట్ల మంది యువతీయువకులకు రూ. 10 వేల నుంచి రూ. 10 లక్షల వరకు హామీ లేకుండా తక్కువ వడ్డీ రుణాలిచ్చాం. నాలుగు కోట్లకు పైగా పేదల ఇళ్ళల్లో మరుగు దొడ్లు కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాం. తొమ్మిది వేల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాం. ఇదంతా ప్రజలకు ప్రయోజనం కల్పించడం కాదా? వీటివల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరగవా? ఇంతకుముందు గుండెకు స్టెంట్ వేయించుకోవాలంటే ఒక మనిషి తన జీవితకాలం పొదుపు చేసిందంతా ఖర్చు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ప్రభుత్వం స్టెంట్ల ధరలను అదుపు చేసిన తర్వాత అంతా రూ. 1.5 లక్షల్లో అయిపోతుంది. మందుల ధరలను తగ్గించాం. ఢిల్లీలో కూర్చుని విమర్శలు చేయడం తేలికే. అట్టడుగు స్థాయిలో ప్రజలకు ప్రయోజనాలు చేరేటట్లు చూడటం కష్టం. ఆ పని మేము చేశాం. మోదీజీ ప్రజాదరణ పైపైది కాదు. ప్రతి ఒక్కరిలో ఆయన పట్ల గౌరవం, ఆదరణ ఉన్నాయి. మాకు మా సొంత ఫేస్‌బుక్ ఖాతా, వాట్సాప్ ఖాతా అవసరమా? మేము నడిపేది స్వచ్ఛంద సేవా సంస్థ కాదు, ఒక లక్ష్యంతో కూడిన ప్రభుత్వం.

**ప్ర: ఒక ప్రచారాస్త్రంగా 'గుజరాత్ నమూనా' కాలం తీరిపోయింది కనుక బిజెపి ఇక రామ మందిరం వంటి హిందుత్వ అంశాలపై దృష్టి సారిస్తుందన్న అభిప్రాయం వినిపిస్తోంది?**

**జ:** దయచేసి ఒకటి అర్థం చేసుకోండి, మేము దేన్నీ ప్రజల నుంచి దాచిపెట్టలేదు. వివాదాస్పద కట్టడం కూల్చివేత జరిగిన తరువాత మేము ప్రతి ఎన్నికల మేనిఫెస్టోలోను రామాలయాన్ని ప్రస్తావించాం. వంటగ్యాస్‌ను పేదలకు అందుబాటులోకి తీసుకురావడం, రామ మందిర నిర్మాణం ఒకదానికొకటి వ్యతిరేకం కాదు. రెండూ జరగవచ్చు.

**ప్ర: రామజన్మ భూమి వివాదాన్ని పరిష్కరించడానికి మీరు ప్రయత్నం చేస్తారా?**

**జ:** ఆ కేసు కోర్టులో ఉంది. అత్యున్నత న్యాయస్థానం దాన్ని విచారిస్తోంది. కనుక ఈ అంశం గురించి మాట్లాడటం సమంజసం కాదు. కాని దాన్ని వాయిదా వేసేందుకు జరిగే జిమ్మిక్కులు పనిచేయవు.

**-జనసందేశ్ ప్రతినిధి**

జనవాణి

# పాకిస్థాన్‌కు అమెరికా ఆర్థిక సహాయం నిలిపివేత

● సుధా కస్తూరి

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్‌కు ఇకపై ఆర్థిక సహాయాన్ని అందించడాన్ని నిలిపివేస్తున్నట్టు చేసిన ప్రకటనలో ఎలాంటి ఆశ్చర్యమూ లేదు. ఆశ్చర్యం కేవలం ఈ ప్రకటనను ట్విట్టర్ ద్వారా చేయడం పట్లే! నిజానికి అమెరికా గత కొన్నేళ్లుగా పాకిస్థాన్‌కు ఈ దిశగా సంకేతాలు పంపుతూనే ఉంది. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని అణచివేసే దిశగా చేయాల్సినంత చేయడం లేదని, ఉగ్రవాద వ్యతిరేకపోరుకు గాను ఇస్తున్న నిధులను దారి మళ్లిస్తోందని అమెరికా చాలా కాలం క్రితమే గుర్తించింది.

నిజానికి అమెరికా ఇలాంటి హెచ్చరికలను గతంలోనూ చేసింది. కానీ ఆ తరువాత కొంత కాలానికే స్వరం మార్చి పాకిస్థాన్‌ను ప్రశంసించిన దాఖలాలూ ఉన్నాయి. పాకిస్థాన్ కూడా ఉగ్రవాద వ్యతిరేకపోరులో తామే అందరికన్నా ఎక్కువగా నష్టపోయామని కూడా చెబుతూ వచ్చింది. అమెరికా ఒకందుకు పోసింది. పాకిస్తాన్ ఒకందుకు తాగింది. ఇప్పుడు ట్రంప్ ఇన్ని మాటలు చెప్పినా అమెరికన్ ప్రభుత్వంలోని ఒక బలమైన వర్గం పాకిస్థాన్‌తో సత్సంబంధాలుండటం మంచిదన్న ఆలోచనను మళ్లీ ముందుకు తెచ్చినా మనం ఆశ్చర్యపోనక్కర్లేదు.

అయితే పాకిస్థాన్ అంతర్జాతీయంగా ఇరకాటంలో పడుతోందన్న మాట వాస్తవం. పశ్చిమాసియాలో జరుగుతున్న సంఘటనలు, దక్షిణాసియాలో, మధ్య ఆసియాలో జరుగుతున్న పరిణామాల్లో పాకిస్థాన్ పాత్ర కుచించుకుపోయింది. భారత్ సఫల దౌత్యనీతి వల్ల పాకిస్థాన్ ప్రాధాన్యం అంతర్జాతీయంగా చాలా తగ్గింది. మారిన అంతర్జాతీయ పరిస్థితుల్లో భారత్ ప్రాధాన్యం చాలా పెరిగింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ఇస్లామిక్ దేశాల సమాఖ్యలోనూ గతంలో ఉన్న ప్రాధాన్యాన్ని పొందలేకపోతోంది. హాఫీజ్ సయీద్ ర్యాలీలో పాలస్తీనా రాయబారి పాల్గొన్న తరువాత భారత్ తన నిరసనను వ్యక్తం చేసిన మరుక్షణం పాలస్తీనా తన రాయబారిని వెనక్కి పిలిపించింది. ఇవన్నీ ఇస్లామిక్ దేశాలలోనూ పాకిస్థాన్ ప్రాధాన్యం తగ్గుదలకు నిదర్శనాలు. ఈ నేపథ్యంలో అమెరికా నిర్ణయం పెద్దగా ఆశ్చర్యం కలిగించదు. అంతేకాదు పాకిస్థాన్‌కు వచ్చే ఏడాది నుంచి అమెరికా నుంచి తీసుకున్న రుణాలను చెల్లించాల్సిన అగత్యం కూడా ఉంది. కాబట్టి పాకిస్థాన్ అమెరికాను పూర్తిగా వ్యతిరేకించగలిగే స్థితిలో లేదు. మరోవైపు దిక్కుతోచని స్థితిలో ఉన్న పాకిస్థాన్‌ను తన గుప్పెట్లో పెట్టుకునేందుకు చైనా ప్రయత్నాలు చేయడం ఖాయం. ఆ మేరకు చైనా సంకేతాలు కూడా పంపుతోంది. కానీ హంబన్‌టోటా రేవు విషయంలో చైనా చేసిన దానిని చూసిన తరువాత పాకిస్థాన్ పాలకులు చైనా ఇనుప గుప్పెట్లోకి వెళ్లే సాహసం చేస్తారా అన్నది వేచి చూడాలి. ఇప్పటికే చైనా పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ విషయంలో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ చైనా పనులను ఆపేసింది. చైనా ఉద్యోగులపై పాకిస్థాన్‌లో జరుగుతున్న దాడులను కూడా చైనా తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌లో అమెరికా పట్ల ఎలాంటి విద్వేషం ఉందో అదే తరహా వ్యతిరేకత చైనా పట్ల కూడా క్రమేపీ పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో పాకిస్థాన్ పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ముందు అంతర్గత ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని అంతం చేయాల్సిన అవసరం ఉంది.

అంతే కాదు అటు అఫ్ఘనిస్తాన్, ఇటు భారత్‌లతో మైత్రీ సంబంధాలను పెంపొందించుకోవలసిన అవసరం కూడా ఉంది. ఇదే జరిగితే తన సంపదను దేశాభివృద్ధికి ఉపయోగించుకుని, పాకిస్థాన్ బాగుపడే అవకాశాలున్నాయి. పాకిస్థాన్ ఇప్పటికైనా ఈ వాస్తవాలను గ్రహించి, ఉగ్రవాదాన్ని ఎగుమతి చేయడం నిలుపు చేయాలి. ఉగ్రవాదాన్ని ఊతంగా తీసుకుని విదేశాంగ విధానాన్ని నెరపుకోవాలన్న ఆలోచనను మానుకోవాలి. భారత్‌తో మైత్రి సంబంధాలను నిజాయితీగా పెంచుకునే దిశగా చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. పాకిస్థాన్‌కు అదొక్కటే మార్గం మిగిలి ఉంది. నిజానికి ట్రంప్ నిర్ణయం పాకిస్థాన్ ప్రజాస్వామ్యానికి వరంగా కూడా పరిణమించే అవకాశం ఉంది. పాక్ రాజకీయాల్లో సైన్యం జోక్యాన్ని తొలగించి, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసుకోగలిగితే, బలపడిన ప్రజాస్వామ్య నేతలతో నేరుగా అంతర్జాతీయ దౌత్య వ్యవహారాలు జరిగితే చాలా మార్పులు వస్తాయి. ఈ అవకాశాన్ని పాకిస్థాన్ ఉపయోగించుకోగలుగుతుందా అన్నది వేచి చూడాలి. ■




సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో శక్తి కేంద్రాల సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మంత్రి శ్రీనివాసులు, మురళీధర్ గౌడ్, పాపారావు, కప్పర ప్రసాద, రాంరెడ్డి, కుడిక్యాల రాములు, శశిధర్ రెడ్డి, బాలేష్ గౌడ్ తదితరులు



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. – గాంధీ




# రాజకీయ సంబరంగా మారిన ప్రపంచ తెలుగు మహాసభలు

• కృష్ణ చైతన్య

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రపంచ తెలుగు మహాసభలు ముఖ్యమంత్రి కే.చంద్ర శేఖర్ రావును, అధికారపార్టీని పొగడ్తల్లో ముంచే సొంత వేదికగా మారింది. తెలుగు భాష పరిరక్షణకు బలమైన పునాదులు వేసి, తెలుగు ఔన్నత్యాన్ని చాటటం మాట ఎలా ఉన్నా ఎవరికి వారు తమ వందిమాగదులతో బలప్రదర్శనకు పరిమితమయ్యారు. తెలుగు భాషకు ఎదురవుతున్న సవాళ్లు, మనం రూపొందించుకోవాల్సిన కర్తవ్యాల గురించి మేధోమథనం జరుగుతుందని ఆశించిన వారికి ఆశాభంగమే కలిగింది.

ప్రపంచ తెలుగు మహాసభలు భాషా సమస్యల మేధోమథన వేడుకలుగా కాకుండా సాహిత్య, సాంస్కృతిక సంబరాలుగా మారడం విచారకరం. తెలుగును బతికించుకోవడం అనే మౌలిక ప్రశ్నపై ఈ మహాసభలు ఎటువంటి పరిష్కారాన్ని చూపించలేకపోయాయి. ఆ దిశలో నిర్మాణాత్మకమైన సమాలోచనలు జరపనే లేదు. తెలుగు పరిరక్షణకు నిర్దిష్టమైన కార్యాచరణను కూడా ప్రకటించ లేదు. తెలంగాణ సంస్కృతి పేరుతో అధికార పార్టీ రాజకీయ ప్రచార ఆర్భాటంగా మహాసభలు జరిగాయి.

తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసి తెలుగువారి ఔన్నత్యానికి గుర్తింపు తీసుకు వచ్చిన గురజాడ, గిడుగు, వీరేశలింగం, ఎన్టీఆర్ ముట్నూరి, రాయప్రోలు, తారుపతి, వెంకటకవులు వంటి వారి ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. సాధారణం గా ప్రభుత్వం ఇటువంటి మహాసభలు నిర్వహిస్తే ముఖ్యమంత్రి, మంత్రులు ప్రారంభ, ముగింపు సమావేశాలకు పరిమితమై, మిగిలిన కార్యక్ర మాలను సాహిత్య, విద్యారంగ ప్రముఖులకు వదిలివేస్తారు. కానీ మొత్తం మహాసభలు ప్రభుత్వ పర్యవేక్షణలో, అధికార పక్షానికి చెందిన ప్రముఖుల కేంద్రంగా జరగడం గమనార్హం. ముఖ్యంగా ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు, ఆయన కుమారుడు, కుమార్తెలను పొగడ్తలతో ముంచెత్తడానికి వచ్చిన అవకాశాలను ఎవరూ వదులుకోలేదు.

అధికార పక్షం, దానికి సన్నిహితంగా ఉండే పక్షాలకు చెందిన నాయకులకే ప్రాధాన్యత ఇచ్చారు. తెలుగులో సరిగ్గా మాట్లాడలేని ఎంఐఎం అధినేతకు ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడే అవకాశం ఇచ్చిన ప్రభుత్వం స్థానిక ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను విస్మరించింది. ప్రభుత్వంలో విభాగంగా ఉంటున్న సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మహాసభలను జరిపారు గాని తెలుగు విశ్వవిద్యాలయం, ఇతర విశ్వవిద్యాలయాలలో తెలుగు విభాగాలకు తగిన ప్రాధాన్యత కల్పించ లేదు.

ప్రపంచ తెలుగు మహాసభలు అంటూ తెలంగాణ తెలుగు మహాసభల వలే జరిపారు. ఇతర రాష్ట్రాల్లో నివసిస్తున్న తెలుగువారు తెలుగు భాషకు సంబంధించి ప్రత్యేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారి సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారం కోసం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బాసటగా ఉంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చినట్లయితే సముచితంగా ఉండేది. కానీ అటువంటి ప్రయత్నం జరగనే లేదు.

> **తెలుగును బతికించుకోవడం అనే మౌలిక ప్రశ్నపై ఈ మహాసభలు ఎటువంటి పరిష్కారాన్ని చూపించలేకపోయాయి. ఆ దిశలో నిర్మాణాత్మకమైన సమాలోచనలు జరపనే లేదు. తెలుగు పరిరక్షణకు నిర్దిష్టమైన కార్యాచరణను కూడా ప్రకటించ లేదు. తెలంగాణ సంస్కృతి పేరుతో అధికార పార్టీ రాజకీయ ప్రచార ఆర్భాటంగా మహాసభలు జరిగాయి.**

మహాసభల చివరి రోజున తెలుగు భాషను కాపాడటం కోసం నిర్దిష్టమైన కార్యాచరణ ప్రకటిస్తామన్న ముఖ్యమంత్రి దానిని దాట వేశారు. తెలంగాణలో ఉన్నవారంతా తప్పని సరిగా తెలుగు చదవాల్సిందే అని ప్రకటించడం అభినందనీయమే. అయితే తెలుగు మాధ్యమం గా చదివిన వారికి ఉద్యోగాలలో, ప్రవేశ పరీక్షలలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వగలమని ప్రకటించినట్లయితే కొంతమేరకు ప్రోత్సాహ కరంగా ఉండేది.

నేడు ప్రపంచ పెద్ద భాషలలో 9వ స్థానంలో ఉన్న తెలుగు భాషా అస్తిత్వ సంక్షోభంలోకి జారిపోతోంది. దాంతో తెలుగు ప్రజల మేధోవికాసానికి ముప్పు పొంచి ఉంది. పర్యవసానంగా తల్లి భాష తెలుగుతో సహా ఏ భాషలోనూ సలక్షణంగా నాలుకు వాఖ్యాలు రాయలేని దుర్భర స్థితికి నూతన తరం చేరుకొంటోంది. అందుకు ప్రధాన కారణం ప్రభుత్వ అండదండలతో నేడు విద్యారంగాన్ని శాసించే ప్రయత్నం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు అని చెప్పవచ్చు.


ఎంతో ఆర్భాటంగా జరిపిన ప్రపంచ తెలుగు మహాసభలలో నిర్మాణాత్మకమైన చర్చలు జరిపి ఉంటే మొత్తం దేశానికి ఒక మార్గదర్శిగా నిలిచి ఉండేది. పాఠశాల విద్యలో ఆంగ్ల భాషా మాధ్యమం పేరిట ప్రభుత్వం, విద్యావ్యాపార వర్గాలు ప్రజల్లో సృష్టిస్తున్న వేలం వెర్రి సమాజంలో విష వృక్షంలా విస్తరిస్తూ మాతృభాషలు అంతరించి పోవడానికి కారణం అవుతోంది. ఇటువంటి ప్రమాదాలను ఎదుర్కొనేందుకు స్పష్టమైన విధానం రూపొందించే ప్రణాళికలు జరగడం లేదు.

భాష వినిమయానికి, అవగాహనకు మాతృభాషను మించిన సౌకర్యవంతమైన భాష మరొకటి ఉండదు. ప్రాథమిక మౌలిక భావనలు మాతృబాషలోనే స్పష్టంగా ఏర్పడతాయి. శిశు వికాసంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాథమిక మౌలిక భావనలు రూపొందించే క్రమం దెబ్బతింటే ముమ్మందు ఆ బిడ్డలో అభివ్యక్తీకరణ సామర్థ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. మన భాషను కోల్పోవడం అంటే మన ఆత్మను కోల్పోవడమే. ఆంగ్లంలో విద్య అభ్యసించనిదే ఉద్యోగ అవకాశాలు రావని, ఆధునిక సమాజంలో నెగ్గుకు రాలేమని, ముఖ్యంగా పోటీ పరీక్షలలో ప్రతిభను కనబరచలేమని ఒక విధమైన ఆత్మన్యూనత భావనలు నేడు వ్యాప్తి చెందుతున్నాయి. ఇటువంటి భావనలు తప్పని రుజువు చేసే ప్రయత్నాలు జరగడం లేదు.

సామాజిక ఆర్థిక వికాసానికి భాషా వికాసం బలమైన పునాది కాగలదని గుర్తించాలి. తెలుగు భాష ఎదుర్కొంటున్న సంక్షోభకర పరిస్థితుల పట్ల సరైన అవగాహన లేకుండా, ఈ పరిస్థితులను ఎదుర్కోవాలనే శ్రద్ధ లేకుండా రాజకీయ మహాసభల వలే తెలుగు మహాసభలను నిర్వహించడం వల్ల చెప్పుకోదగిన ప్రయోజనం ఉండదు. తెలుగు భాషా పరిరక్షణ ఉద్యమానికి బలమైన భూమికను ఏర్పర్చడంలో ప్రపంచ మహాసభలు చెప్పుకోదగిన కృషి చేయలేదని చెప్పక తప్పదు. ■

ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడం సాధ్యం కాదు. – బార్కం

విశ్లేషణ



# సైన్స్ కాంగ్రెస్ తరలింపు - కేసీఆర్ ప్రభుత్వ అసమర్థత

● ప్రవీణ్

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జనవరి 3 నుండి 7 వరకు జరగాల్సిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలు అర్ధాంతరంగా పక్షం రోజుల ముందే రద్దవడం దిగ్భ్రాంతి కలిగిస్తుంది. ఇక్కడ జరగాల్సిన ఈ సమావే శాలు మార్చిలో ఇంఫాల్‌లోని మణిపూర్ సెంట్రల్ యూనివర్సిటీలో జరపాలని సైన్స్ కాంగ్రెస్ నిర్ణయించడం కేసీఆర్ ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతోంది.

చివరి క్షణంలో సమావేశాలు రద్దయి మరో ప్రాంతానికి తరలడం ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ వందేళ్ల చరిత్రలో ఇదే తొలిసారి. ప్రతి సంవత్సరం దాదాపుగా ఈ తేదీలలో దేశంలో ఏదో ఒకచోట సమావేశాలు జరుగుతాయి. ఎన్నికల సమయం మినహా ఆ సమావేశాలకు ప్రధానమంత్రి హాజరవుతూ ఉంటారు. మనదేశంలో దేశవిదేశాల్లోని ప్రముఖ శాస్త్రవేత్త లు అందరూ కలుసుకొనే ఏకైక సందర్భం ఈ సమావేశాలే.

ప్రతి విశ్వవిద్యాలయం కూడా సైన్స్ కాంగ్రెస్ సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తాయి. అందుకు పోటీ పడుతూ ఉంటాయి. శతవార్షికోత్సవాలు జరుపుకొంటున్న చారిత్రాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ సమావేశాలను జరపాలని మొదట నిర్ణయించారు. డిసెంబర్ మొదటివారంలో సైన్స్ కాంగ్రెస్ ప్రతినిధి బృందం యూనివర్సిటీకి వచ్చి ఇక్కడ ఏర్పాట్లను పరిశీలించింది. తర్వాత హైదరాబాద్ నగర ఇంఛార్జ్ పోలీస్ కమీషనర్ వి.వి.శ్రీనివాసరావు సారథ్యంలో ఒక భద్రత బృందం విశ్వవిద్యాల యాన్ని సందర్శించడం, మరో రెండు, మూడు రోజులకే సమావేశాలు వాయిదా పడటం జరిగిపోయాయి.

దాంతో ఈ సమావేశాలను జరుపుతామని ఏడు విశ్వవిద్యాలయాలు పోటీ పడగా మణిపూర్ విశ్వవిద్యాలయానికి ఈ అవకాశం దక్కింది. ఉస్మానియాలో జరగాల్సిన ఈ సదస్సు అకస్మాత్తుగా మరోచోటకు తరలిపోవడం పట్ల ఇటు తెలంగాణ ప్రభుత్వం గాని, సైన్స్ కాంగ్రెస్ గాని అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. సదస్సును నిర్వహించేందుకు సిద్ధంగాలేమని ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ ఇచ్చిన లేఖ మేరకు వాయిదా వేస్తున్నట్లు ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఉస్మానియా యూనివర్సిటీలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సమావేశాలను నిర్వహించలేమని వైస్‌ఛాన్స్‌లర్ తెలిపారని వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. అయితే ఈ ప్రకటనను ఉస్మానియా వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ రామ చంద్రం ఖండించారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ వాయిదా వేయాలంటూ తాము సమాచారాన్ని పంపించలేదని స్పష్టంచేశారు. మరి ఎవరు పంపినట్లు? భద్రత, నిఘా అధికారుల హెచ్చరికల వల్లనే ఇటువంటి నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

> **తెలంగాణ ఉద్యమానికి సూత్రధారులైన ఉస్మానియా విద్యార్థుల ముందుకు రావడానికి కేసీఆర్ జంకడంతోనే ఓయూలో ప్రతిష్ఠాత్మ కమైన సైన్స్ కాంగ్రెస్ జరగకుండా పోయినట్లు స్పష్టమవుతోంది. అయితే సైన్స్ కాంగ్రెస్ జరుపలేని తమ అసమర్థత నుండి ప్రజల దృష్టి మళ్లించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సాకులు వెతుకుతుంది**

సమావేశాల నిర్వహణకు తాము అన్నివిధా లా సన్నద్ధమయ్యామని, వాటిని విజయవంతం చేసేందుకు మూడునెలలుగా పలు కమిటీలు వేసి కృషి చేస్తున్నామని వీసీ వివరించారు. ఇందుకోసం వర్సిటీ పరీక్షల తేదీలను కూడా మార్చినట్టు చెప్పారు. ఉస్మానియా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ సాంకేతికతను, జ్ఞానాన్ని ఒడిసి పట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నదని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాల నిర్వహణకు ముందుకొచ్చామని చెప్పారు.

తెలంగాణ ఉద్యమంలో నిర్ణయాత్మక పాత్ర పోషించిన విద్యార్థుల ఉద్యమ కేంద్రంగా భాసిల్లిన ఉస్మానియా విద్యార్థులు తొలి నుండీ కేసీఆర్ అవకాశవాద ధోరణులను ఎండగడుతూనే ఉన్నారు. తమ త్యాగాలతో ఏర్పడిన ప్రభుత్వం తమ ఆశలను వమ్ము చేస్తున్నదని అవకాశం చిక్కినప్పుడల్లా విమర్శిస్తూనే ఉన్నారు. కేసీఆర్ ప్రభుత్వ విధానాలపై నిప్పులు గక్కుతున్నారు. అందుకనే ఉస్మానియా పేరు చెబితేనే కేసీఆర్ ప్రభుత్వానికి వణుకు పుట్టుకొస్తుంది. గత ఏప్రిల్‌లో ఉస్మానియా శతవార్షికోత్సవాలను అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రారంభించిన సందర్భంగా విద్యార్థుల నుండి ప్రతిఘటన ఎదురవుతుందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో కేసీఆర్ మాట్లాడే ధైర్యం చేయలేదు. అప్పటి నుండి ప్రభుత్వం అవమానభారంతో కృంగిపోతోంది.


అందుకే ఇప్పుడు సైన్స్ కాంగ్రెస్ జరిపితే తప్పకుండా ప్రధాని నరేంద్ర మోదీ హాజరవు తారని, ఆ సభలో ముఖ్యమంత్రిగా కేసీఆర్‌కు మాట్లాడే అవకాశం ఉండకపోవచ్చని ప్రభుత్వం భద్రతా కారణాలు చూపి వెనుకడుగు వేసినట్లు కనిపిస్తుంది. ఒక సమయంలో సైన్స్ కాంగ్రెస్ ప్రారంభోత్సవాలను ఉస్మానియా వెలుపల జరపాలని, ఇతర కార్యక్రమాలను ఉస్మానియా లో నిర్వహించాలని నిర్ణయించారు. ఆ విధంగా జరిగితే ఉస్మానియా అంటే ప్రభుత్వం పరిగెత్తుకు పోయిందని విమర్శలు రావచ్చని భయపడినట్లు కనిపిస్తోంది. ఏది ఏమైనా తెలంగాణ ఉద్యమానికి సూత్రధారులైన ఉస్మానియా విద్యార్థుల ముందుకు రావడానికి కేసీఆర్ జంకడంతోనే ఓయూలో ప్రతిష్ఠాత్మ కమైన సైన్స్ కాంగ్రెస్ జరగకుండా పోయినట్లు స్పష్టమవుతోంది.

అయితే సైన్స్ కాంగ్రెస్ జరుపలేని తమ అసమర్థత నుండి ప్రజల దృష్టి మళ్లించడం కోసం పార్లమెంట్ సమావేశాలు జనవరి 5 వరకు ఉన్నందున ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన ఖరారు కాలేదని, అందువల్లే ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను వాయిదా వేశారని టీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. సమావేశాలను రద్దు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పే ప్రయత్నం చేశారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ తరలివెళ్లడంపై ఉస్మానియా విద్యార్థులు ఆగ్రహంగా ఉన్నారు. ■



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. – గాంధీ

విశ్లేషణ



# దురుద్దేశపూరితంగా వర్సిటీ ఘర్షణలు

● **కొట్టె మురళీ కృష్ణ**, బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు

గత కొన్ని సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాల్లో పలు దురదృష్టకర సంఘటనలు జరుగుతున్నాయి. ఈ సంఘటనలు జరిగిన ప్రతీసారి ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ఘర్షణలు దేశవ్యాప్తంగా వ్యాపించి ఎవరికి వారు దురుద్దేశపూరిత వాతావరణం సృష్టిస్తున్నారు. ఇందుకు సైద్ధాంతిక విభేదాలే కారణం. జేఎన్‌యూ, హెచ్‌సీయూ, శాతవాహన యూనివర్సిటీల ఘటనలు వాస్తవిక సామాజిక దృక్పథాన్ని చూపించలేకపోతున్నాయి. ఈ ఘటనలు తాత్కాలిక ప్రయోజనాలు ఆశించినవే.

దశాబ్దాల కాలంగా విశ్వవిద్యాలయాల్లో అనేక జాతీయస్థాయి విద్యార్థి సంఘాలు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. అందులో కమ్యూనిస్టు ప్రభావిత సంఘాలు, జాతీయవాద సంఘాలు, ప్రాంతీయ స్థాయి సంఘాలు ఉన్నాయి. తాత్కాలికంగా ఏర్పడ్డ కొన్ని విద్యార్థి సంఘాల ధోరణితో విశ్వవిద్యాలయాల్లో సమస్యాపూరిత వాతావరణ ఏర్పడుతోంది. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ కారణంగా వేముల రోహిత్ వివాదం, తెలంగాణ విద్యార్థి వేదిక, బహుజన స్టూడెంట్ ఫ్రంట్ కారణంగా శాతవాహన విశ్వవిద్యాలయంలో భారతమాత చిత్రపటం, మనువాద స్మృతుల దహనం వివాదంగా మారింది.

మనువాదస్మృతి అమలులో లేని నాగరిక సమాజంలో దాని ప్రతుల దహనంతో ఏ నూతన సమాజాన్ని ఆవిష్కరించనున్నారో తెలియజేయాల్సిన అవసరం ఉంది. మనువాదస్మృతి స్థానంలో సంస్కరణవాది అయిన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని దేశానికి అందించారు. అంబేద్కర్ రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యబద్ధంగా మనం అనుసరిస్తున్నాం. ప్రతి రంగంలో అవకాశాలు కల్పించడానికి ప్రతి వర్గానికి రాజ్యాంగం భరోసా కల్పిస్తోంది. దీనికి భారత సమాజం అంగీకరిస్తోంది. అయితే వామపక్షభావజాల కుహనా మేధావులు, నాయకులు దీనిని స్వీకరించకుండా తమ సైద్ధాంతిక ఉనికి కోసం యూనివర్సిటీల క్షేత్రస్థాయిలో అలజడులు, ఘర్షణలు సృష్టిస్తూ అక్కసు వెళ్లగక్కుతున్నారు. అంబేద్కర్ పేరుమీదున్న స్టూడెంట్ అసోసియేషన్, తెలంగాణ విద్యార్థి వేదిక మరికొన్ని స్థానిక విద్యార్థి సంఘాల పేరిట కార్యకలాపాలు కొనసాగిస్తుండడం తమ రాడికల్ మూల సిద్ధాంతాలను అమలు చేసేందుకు కొందరు పూనుకుంటున్నారు. ఈ సంఘాలకు మూల చిరునామాను, మూల సిద్ధాంతాన్ని అంగీకరించే వాస్తవ ధైర్యం లేదన్నది కాదనలేదని సత్యం. అజ్ఞాతంలో ఉన్న పలు నిషేధిత సంస్థల ప్రోద్బలంతో నడుస్తున్న కొన్ని సంస్థలు, కొందరు కుహనా మేధావులు విశ్వవిద్యాలయాల్లో తమ నక్సలైట్ ఎజెండా కొనసాగిస్తున్నారు. అంబేద్కర్ పేరుతో, ఫోటోతో కార్యక్రమాలు చేపట్టిన విద్యార్థి సంఘాల నాయకులు అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రతిరూపం అయిన భారత పార్లమెంట్‌పై దాడి చేసిన ఉగ్రవాదులను అమరులుగా కీర్తించి,

**సెక్యులర్ వాదులుగా చెప్పుకునే వామపక్షాలు ముస్లిం మహిళల స్వేచ్ఛ, దుర్భర జీవితాలపై... క్రిస్టియన్ చారిటీల ఆగడాలపై ఎందుకు ఉద్యమించడం లేదో సమాధానం చెప్పాలి. విదేశీ నిధుల కోసమో.. లేక ఎన్జీవోల నిధుల కోసమో కానీ కమ్యూనిస్టులు అనైతిక అంశాలను చర్చానీయాంశంగా మార్చి గందరగోళ పరిస్థితులను సృష్టిస్తున్నారు.**

నివాళులు అర్పించడం మనం చూశాం. దీనిని అంబేద్కర్‌పై దాడిగానే పరిగణించాలి. ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తులకు కుహనా మేధావులు, ప్రొఫెసర్ల మార్గదర్శనం, ప్రోత్సాహం ఉండడం విచారకరం. ఈ ఆచార్యులు ఎవరూ తమ ముసుగు తొలగించి శాశ్వత చిరునామా అయిన నక్సలైట్ విధానాన్ని వెల్లడించే ధైర్యం చేయలేరు. ఎందుకంటే రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రాథమిక స్థాయిలో తమ ఉద్యోగాల భద్రతే కోరుకుంటారు కాబట్టి.

విద్యార్థులు, యువకుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిన వివేకానందుడి బోధనతత్వాలను వ్యతిరేకించిన కమ్యూనిస్టులు తదనంతర కాలంలో చారిత్రాత్మక తప్పిదంగా పేర్కొన్నారు. దీన, దళిత, దు:ఖితులను దైవంగా భావించాలన్న వివేకానందుడి బోధనలతో స్వయం సేవక్ సంఘ్, అఖిల భారత విద్యార్థి పరిషత్, సామాజిక సమరసత వేదికలు పనిచేస్తున్నాయి. పరాయి పాలనలో వచ్చిపడ్డ వికృతులను, అపశృతులను ఈ వేదికలు సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాయి. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వమూ అంబేద్కర్ రాజ్యాంగ విలువలకు కట్టుబడి దేశ సమగ్రాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోంది. దీనిని జీర్ణించుకోలేని కుహనా మేధావి వర్గం మొదటగా విద్యార్థులను అస్థిరపర్చేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఆ క్రమంలో 'కిస్ ఆఫ్ లవ్', 'పెద్దకూర పండుగ', దేశద్రోహులకు నివాళి తదితర కార్యక్రమాలు చేపడుతూ తమ అక్కసు వెళ్లగక్కుతున్నారు.

అంబేద్కరిస్టులుగా చెప్పుకునే వామపక్ష భావజాల మేధావులు, నాయకులు తమను తాము ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయం ఇది. కాలగర్భంలో కలిసి ప్రదర్శనశాల స్థాయిలో ఉన్న కమ్యూనిస్టులూ తమ పద్ధతులను మార్చుకుంటున్నారు. త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ హిందూ ఉత్సవాలకు హాజరవుతున్నారు. కమ్యూనిస్టు నాయకుడు నారాయణ తిరుమల వెంకటేశ్వరుడిని దర్శించుకుంటున్నారు. విశ్వవిద్యాలయాల్లో ఘర్షణలు సృష్టిస్తూ హిందూ సమాజంపై ఆరోపణలు, అపోహలు సృష్టిస్తోన్న వామపక్షీయులు అంతర్మథనం చేసుకోవాలి. కమ్యూనిస్టుల స్వర్గంగా ఉన్న చైనా, రష్యా దేశాల సామ్రాజ్యవాద, దురహంకార నిర్బంధ వైఖరులను సమీక్షించి తమ విధానాలను, సిద్ధాంతాలను మార్చుకోవాలి. సెక్యులర్ వాదులుగా చెప్పుకునే వామపక్షాలు ముస్లిం మహిళల స్వేచ్ఛ, దుర్భర జీవితాలపై... క్రిస్టియన్ చారిటీల ఆగడాలపై ఎందుకు ఉద్యమించడం లేదో సమాధానం చెప్పాలి. విదేశీ నిధుల కోసమో.. లేక ఎన్జీవోల నిధుల కోసమో కానీ కమ్యూనిస్టులు అనైతిక అంశాలను చర్చానీయాంశంగా మార్చి గందరగోళ పరిస్థితులను సృష్టిస్తున్నారు. జ్ఞానాన్ని అందిస్తూ, సామాజిక, ఆర్థిక, సాంకేతిక, సంక్షేమ, అభివృద్ధి విషయాల్లో పరిశోధన కేంద్రాలుగా మారాల్సిన విశ్వవిద్యాలయాలను పరిరక్షించేందుకు ప్రజాస్వామ్యవాదులు బాధ్యత తీసుకోవాలి. ■

అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. – బైరన్




# నిరంతర విద్యుత్‌పై కేసీఆర్ కోతలు



ఏ.రాకేష్ రెడ్డి
బిజెపి తెలంగాణ అధికార ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతీ పథకాన్నీ, ప్రతీ కార్యక్రమాన్నీ, సాధించిన ఘనతకూ గులాబీ రంగు పూసి ఈ ఘనత మా వల్లే అని ప్రచారం చేసుకోవడం టీఆర్ఎస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. వ్యవసాయానికి అందిస్తున్న 24 గంటల విద్యుత్ విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం అదే వింత వైఖరి అవలంబిస్తోంది. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన ఏ ఒక్క ప్రాజెక్ట్‌లోనూ అదనంగా ఒక్క మెగా వాట్ కరెంటు ఉత్పత్తి చేయకుండా, 24 గంటల కరెంటు మా ఘనతే అని ప్రచారం చేసుకోవడం వారి దివాళాకోరుతనానికి అద్దం పడుతుంది.

వాస్తవానికి 2014లో మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత బొగ్గు గనుల వేలం, వాటి తవ్వకం, బొగ్గు రవాణా విషయంలో చేపట్టిన అనేక సంస్కరణల వల్ల బొగ్గు ఉత్పత్తి 50 శాతం పెరిగింది. ఫలితంగా, దేశంలో థర్మల్ విద్యుదుత్పత్తి గణనీయంగా పెరిగింది. దీనికి తోడు 100 గిగావాట్ సౌర విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సౌర విద్యుదుత్పత్తిని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. అందులో భాగంగానే రాష్ట్రంలో 3,500 మెగావాట్ల సౌర విద్యుదుత్పత్తికి అవకాశం లభించింది. పైగా ఉత్తర భారతదేశాన్ని దక్షిణ భారతదేశంతో అనుసంధానించే గ్రిడ్‌ను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయడంతో ఉత్తర, దక్షిణ భారతదేశం మధ్య విద్యుత్ సరఫరాకు అవకాశం ఏర్పడింది. దీనికి తోడు దక్షిణాది రాష్ట్రాల్లో విద్యుత్తు సరఫరా లైన్లను, వాటికి కావాల్సిన ఇతర మౌలిక సదుపాయాలను కేంద్రం ఏర్పాటు చేసింది. ఫలితంగా ట్రాన్స్‌మిషన్ సామర్థ్యం 71 శాతం పెరిగింది.

నష్టాల్లో ఉన్న విద్యుత్తు పంపిణీ సంస్థలను గట్టెక్కించాలనే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఉదయ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో అప్పుల ఊబిలో చిక్కుకున్న పంపిణీ సంస్థలు ప్రగతి బాట పట్టాయి. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో కూడిన ఎల్ఈడీ బల్బులు సరఫరా చేయడంతో దేశవ్యాప్తంగా 12 వేల మెగావాట్ల విద్యుత్తు ఆదా అవుతోంది. వీటన్నింటి కారణంగా విద్యుత్ కొరత నుండి విద్యుత్ మిగులు దేశంగా భారత్ రూపాంతరం చెందింది. మూడేళ్ళలో విద్యుత్తు రంగాన్ని గాడిలో పెట్టి పరుగులు పెట్టిస్తున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీదే అనడంలో అతిశయోక్తి లేదు.

గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ఒక్కో యూనిట్ విద్యుత్‌కు రూ.15 నుండి రూ.18 వరకు చెల్లించేవి. మోదీ ప్రభుత్వం చర్యల ఫలితంగా ఇప్పుడు చాలా తక్కువ ధరకు ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎంత కావాలంటే అంత విద్యుత్తు అందుబాటులోకి వచ్చింది. 2017-18లో దేశంలో అవసరమైన విద్యుత్తు 12,29,661 మిలియన్ యూనిట్లు కాగా, లభ్యత 13,37,828 మిలియన్ యూనిట్లు, మిగులు 1,08,167 మిలియన్ యూనిట్లుగా ఉంది. అంటే అవసరమైన విద్యుత్తు కన్నా లభ్యత ఎక్కువగా ఉందన్నమాట. వాస్తవం ఇలా ఉంటే తామేదో సాధించామన్నట్టు టీఆర్ఎస్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా చేస్తూ అబద్ధపు ప్రచారాలకు పాల్పడుతోంది.

సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ 2016-17 వార్షిక నివేదిక ప్రకారం చండీఘర్, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, గుజరాత్, గోవా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పాండిచేరి, కేరళ, సిక్కిం, ఒడిశా, వెస్ట్ బెంగాల్, జార్ఖండ్, మేఘాలయ రాష్ట్రాల్లో కోతలు లేకుండా మిగులు విద్యుత్తు అందుబాటులో ఉంది. మొత్తం 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో విద్యుత్ కోతలు లేవు. ఇక రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర, బీహార్ రాష్ట్రాల్లో కేవలం 1 నుండి 2 శాతం వరకు లోటు ఉంది. అలాగే 2017-18 సంవత్సరంలో 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో విద్యుత్ కొరత ఉండదని స్పష్టం చేసింది. మిగిలిన రాష్ట్రాల్లో కూడా అతితక్కువ విద్యుత్ కొరత ఉంటుందనీ, ఒకవేళ ఉన్నా బహిరంగ మార్కెట్లో విద్యుత్ కొనుగోలు చేసి కొరతను అధిగమించడం పెద్ద కష్టమేమీ కాదని ఆ రిపోర్టులో పేర్కొన్నారు.

తెలంగాణ వచ్చిన తరువాత మొదలు పెట్టిన ఒక్క ప్రాజెక్టూ ఇప్పటివరకూ విద్యుదుత్పత్తి మొదలు పెట్టలేదు. మరి 24 గంటల కరెంటు టీఆర్ఎస్ ఘనత ఎలా అవుతుంది? కాంగ్రెస్ హయాంలో కరెంటు కోతలు ఉండేవి, టీఆర్ఎస్ హయాంలో మాటల కోతలు ఉన్నాయి. ■




గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ ఉపఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కొలను సంతోష్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ


ఈ భూమ్మీద జన్మచేత ఎవరూ అధికులు కారు. బహిరింద్రియ నిగ్రహం కలవారే ఇతరులకన్నా అధికులు, ఉత్తములు. – శ్రీ జ్యోతిరావు ఫూలే



డిసెంబర్ 27న రాష్ట్ర కార్యాలయంలో బేటీబచావ్ బేటీపడావ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, జాతీయ నేత ఇంద్రసేనారెడ్డి, గొంగులూరి విజయలక్ష్మీ, ఉమారాణి, గీతామూర్తి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



వాజ్‌పేయి జన్మదినోత్సవం సందర్భంగా ముషీరాబాద్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సందర్శించిన రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్




డిసెంబర్ 23న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మజ్దూర్ సెల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డా.కె.లక్ష్మన్



డిసెంబర్ 26న హుజూర్‌నగర్‌లో బొబ్బ భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు



మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు, పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్ రెడ్డి, మోనార్టీ మోర్చా అధ్యక్షుడు అఫ్సర్ పాషా, హనీఫ్ అలీ తదితరులు




కామారెడ్డి జిల్లాలో బిచ్‌కుంద మండలంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శైలూ, ధ్యానేశ్వర్ ఆధ్వర్యంలో చేరిన పలువురు నేతలు, కార్యకర్తలు




మేడ్చల్ జిల్లా బిజెపి మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు, షేక్ షాజహాన్ తదితరులు



డిసెంబర్ 22న బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో జిల్లా అధ్యక్షురాలు పద్మజా రెడ్డి, జిల్లా నాయకులు




# త్రిపురలో మార్క్సిస్టుల కథ కంచికేనా?

● కర్రావు

ఓటమి భయం మొదలైతే వామపక్షులు మొట్టమొదట మరిచిపోయేది మార్క్స్‌ని, మావోని. ఈశాన్య రాష్ట్రం త్రిపురలో వామపక్షులు ఈ మధ్య మార్క్స్, మావోల ఊసెత్తడం లేదు. గతితార్కిక వాదం, శ్రమ దోపిడి వంటి భాష వినిపించడం లేదు. త్రిపుర విషయంలో కమ్యూనిస్టుల భాష చూడండి!! "త్రిపురలోని మా ప్రభుత్వం లవకుశుల్లాంటిది. లవుడు, కుశుడు కలిసి శ్రీరామచంద్రుడి అశ్వమేథ యాగపు గుర్రాన్ని నిలువరించి, తమ బలం నిరూపించుకున్నారు. మేమూ లవకుశుల్లాగా మోదీ విజయయాత్రను అడ్డుకుంటాం." ఈ మాటలన్నది సీతారాం ఏచూరి. మార్క్స్‌పై ఒట్టేసి మరీ ఆయన పురాణాలను ఉదహరించడమే కాదు. త్రిపుర ఓటర్లకు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. మరో మార్క్సిస్టు మంత్రి "మేం పాండవులం. బిజెపి కౌరవులు. బిజెపి బలం ఎక్కువైనా పాండవులదే గెలుపు" అన్నాడు. హిందూ పురాణాలు, రాముడు గుర్తుకొస్తున్నాడంటే సీపీఎంకి ఆఖరి కంచుకోట బద్దలైపోతుందన్న భయం పట్టి పీడిస్తోందన్నమాట. 2018లో ఎన్నికలు జరిగితే చరిత్రను బిజెపి తిరగరాస్తుందేమోనన్న కంగారు వారిలో స్పష్టంగా కనిపిస్తోంది. ముందుగా అసోం, ఆ తరువాత అరుణాచల్, మణిపూర్, నాగాలాండ్ (ఎన్డీయే మిత్రపక్షం ఏలుబడిలో ఉంది)లలో బిజెపి ప్రభుత్వాలున్నాయి. మేఘాలయ, త్రిపురల్లో కూడా చరిత్ర తిరగరాస్తే ఒక్క మిజోరం మినహా మొత్తం ఈశాన్య భారతం బిజెపి పరం అవుతుంది. ఈ భయం పట్టుకున్న మార్క్సిస్టులు రామాయణం, భారతాలను ఆశ్రయిస్తున్నారు.

త్రిపురలో కొత్త గాలి వీస్తోంది. రాష్ట్రంలో బిజెపికి ప్రజల నుంచి భారీ ఎత్తున మద్దతు లభిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గణనీయమైన విజయాలను సాధించడమే కాదు, సీపీఎంను గద్దె దించే సామర్థ్యం తనకుందని నిరూపించుకుంది. రాబోయే రోజుల్లో మార్క్సిస్టుల అవినీతి పాలనకు బిజెపి చరమగీతం పాడుతుందన్న నమ్మకం ప్రజల్లో కలుగుతోంది. అందుకే అమిత్ షా, రామ్ మాధవ్, హిమాంత్ విశ్వశర్మ వంటి నాయకుల సభలకు భారీగా జనం వస్తున్నారు. ముఖ్యంగా యువత బిజెపి వైపు వస్తోంది. దీంతో వాతావరణం ఒక్కసారిగా మారింది.

త్రిపుర అసెంబ్లీలో అరవై స్థానాలున్నాయి. ప్రస్తుతం వామపక్షాలకు 49 స్థానాలున్నాయి. అయితే వామపక్షాలు ఇటీవల చేయించుకున్న సర్వే ప్రకారం 30 సీట్లలోనే వారు బలంగా ఉన్నారు. బిజెపి బలం గణనీయంగా పెరుగుతోందని కూడా సర్వే వెల్లడించింది. అంటే రాబోయే రోజుల్లో ఈ పరిస్థితి మరింత దిగజారవచ్చు. అంటే సీపీఎం మెజారిటీ సాధించే అవకాశాలు నానాటికీ సన్నగిల్లుతాయి. సాధారణ ప్రజల్లో మోదీ పట్ల అనితరసాధ్యమైన ఆకర్షణ ఉంది. సీపీఎం మూడున్నర దశాబ్దాల పాలనలో అవినీతి పెచ్చరిల్లిపోయింది. పరిస్థితి ఎంత దిగజారిందంటే సిపాహిజలా నేషనల్ పార్క్‌లో జంతువులకు పెట్టే ఆహారం తాలూకు డబ్బును కూడా మార్క్సిస్టు క్యాడర్లు దోచుకుంటున్నారు. మార్క్సిస్టు ప్రభుత్వం చేసిన తప్పిదం వల్ల ఇటీవలే పదివేలకు పైగా ప్రభుత్వోద్యోగాలను హైకోర్టు రద్దు చేసింది. దీని పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ సొంత నియోజకవర్గంలో ఇప్పటి వరకూ ఒక్క ఆస్పత్రి లేదు. అంతే కాదు. దశాబ్దాలుగా సీపీఐ రాజ్యమేలుతున్న ధలాయ్ జిల్లాలో మంచి ఆస్పత్రి లేదు. సిమ్నా, హెజామారా, బెహాలాబారీ, బచాయ్ బారీ, మోహన్‌పూర్, ఉదయ్‌పూర్, బిలోనియా, సబ్రూమ్, తెలియామురా, కైలాస్‌షహర్ వంటి ప్రాంతాల్లో ప్రజలు బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారన్నది బహిరంగ సత్యం. అన్నిటికన్నా ముఖ్యమైన అంశం ఏమిటంటే 2013 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌తో సీపీఐకి రహస్య అవగాహన ఉండేది. అందులో భాగంగా కాంగ్రెస్ ఉత్తుత్తి పోటీ చేసింది. ఈ సారి అలా జరిగే అవకాశాలు లేవు. త్రిపురలో వామపక్షాలు ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్‌ను మా మోదీ అని అభివర్ణిస్తోంది. అయితే ప్రజలు మాత్రం ఆయన మౌనమోహన సింగ్ అంటున్నారు.

త్రిపుర రాజకీయాల్లో గిరిజనులు కీలకం. ఇరవై స్థానాలు గిరిజనులకు రిజర్వ్ అయ్యాయి. ఓటర్లలో 30 శాతం గిరిజనులే. గిరిజనుల్లో చిన్న చిన్న పార్టీలు ఆధిపత్య పోరాటంలో ఉండి, వామపక్షాలకు ఇన్నాళ్లూ గెలుపునిస్తూ వచ్చాయి. ఈ సారి ఈ చిన్న చిన్న గిరిజన పార్టీలన్నీ బిజెపితో కలిసి ఒక కూటమిగా ఏర్పడ్డాయి. ఫలితంగా గిరిజన ఓట్లు చీలే అవకాశాలు లేవు. ఈ చిన్న పార్టీలన్నీ ఇప్పుడు వామపక్షాలను ఓడించేందుకు సమాయత్తం అవుతున్నాయి. మొత్తంమీద త్రిపురలో వామపక్షాల కథ కంచికి వెళ్లబోతోంది. ఒక మహత్తరమైన మార్పునకు త్రిపుర వేదిక కాబోతోంది. ఈశాన్యంలో బిజెపి సాంస్కృతిక జాతీయవాదం విజయ దుందుభి మోగించబోతోంది. ■



రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ధర్నాలో కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, మహిళ మోర్చా అధ్యక్షురాలు ఆకుల విజయ తదితరులు








# Mann Ki Baat

# నవ యువ భారత ఓటర్లకు స్వాగతం

**2017లో చిట్టచివరి 'మన్ కీ బాత్' (మనసులో మాట)తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తిదాయక ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. డిసెంబర్ 31న ఆకాశవాణిలో ప్రసారమైన ఈ 'మన్ కీ బాత్'లో మోదీ అనేక అంశాలను ప్రస్తావించారు. కొత్త సంవత్సరంలోనూ తన మాటల పరంపర కొనసాగుతుందంటూనే కొత్త విషయాలను చెప్పుకుందామన్నారు. కొత్త అనుభవాలు పంచుకుందామన్నారు. 2018లో అడుగుపెడుతున్న సందర్భంగా దేశప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. ఆ ప్రసంగంలోని ముఖ్యాంశాలు వారి మాటల్లోనే.**

☞ కొద్ది రోజుల క్రితమే డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను వైభవంగా జరుపుకొన్నారు. ఏసుక్రీస్తు అన్నింటి కన్నా ఎక్కువగా సేవాభావం గురించి చెప్పే వారు. సేవాభావం సారాన్ని మనం బైబిల్‌లో కూడా చూస్తాము. "దేవుని కుమారుడు సేవలు పొందడానికి రాలేదు. సేవ చేయడానికి జన్మించాడు. తన జీవితాన్ని మానవజాతికి ఒక వరంలా అందివ్వడానికి వచ్చాడు" అని బైబిల్‌లో ఒక వాక్యం చెబుతుంది. సేవా పరమో ధర్మః అని మన పెద్దలు అన్నారు. మానవ సేవే మాధవ సేవ. మహా పురుషులను స్మరించుకుంటూ, పవిత్రమైన తిథులను తలుచుకుంటూ వారందించిన విలువల ప్రకారం జీవించడానికి ప్రయత్నిద్దాం.

☞ ఈ జనవరి 1 ప్రత్యేకమైనది. ఎవరైతే 2000 సంవత్సరం లేదా తరువాత పుట్టారో, అంటే 21వ శతాబ్దంలో జన్మించిన వారందరికీ 2018, జనవరి నుండీ ఓటు వేసే అర్హత వస్తుంది. భారత రాజ్యాంగం 21వ శతాబ్దపు ఓటరులకు, "నవ భారత ఓటర్లకు" స్వాగతం పలుకుతోంది. యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని మనవి చేస్తున్నాను. యావత్ భారతదేశం యువతకు 21వ శతాబ్దపు ఓటర్లుగా స్వాగతం చెప్పడానికి ఉవ్విళ్ళూరుతోంది.

☞ 'నవ భారతం' జాత్యహంకారం, సాంఘిక దురభిమానం, తీవ్రవాదం, అవినీతి మొదలైన విషాల నుండి విముక్తమై మురికి, పేదరిక రహిత నవ భారతం అవ్వాలి. నవ భారతంలో అందరికీ సమానమైన అవకాశాలు లభించి అందరి ఆశలు, ఆకాంక్షలు తీరాలి. శాంతి, ఏకత్వం, సద్భావనలు మనకు మార్గదర్శకాలు కావాలి. నవ భారతాన్ని ఎలా నిర్మించాలో యువత మేథోమథనం చెయ్యాలనేది నా కోరిక. భారతదేశంలోని ప్రతి జిల్లాలో ఒక నమూనా పార్లమెంటు (మాక్ పార్లమెంటు) ను ప్రారంభిద్దామా..!? అందులో 18 ఏళ్ల నుండీ 25 ఏళ్ళ లోపు యువత కలిసి నవ భారతం గురించి మేధోమథనం చేస్తూ, మార్గాలు అన్వేషిస్తూ, ప్రణాళికలు తయారు చేసి, మన సంకల్పాలను 2022 కన్నా ముందే ఎలా పూర్తి చేయాలో ఆలోచించి, మన స్వాతంత్ర్య సమర యోధులు కలలు కన్న భారతదేశ నిర్మాణాన్ని ఎలా చేయాలా అని ఆలోచిస్తే బావుంటుంది కదా!

☞ కశ్మీర్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఎగ్జామినేషన్‌లో అగ్రగామిగా నిలిచిన అంజుమ్ బషీర్ ఖాన్ ఖట్టక్ తాలూకూ ప్రేరణాత్మక గాథ నాకు తెలిసింది. ఆయన తీవ్రవాదం, ద్వేషం సంకెళ్ల నుండి బయటపడి, కశ్మీర్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ పరీక్షలో టాపర్‌గా నిలిచాడు. 1990లో తీవ్రవాదులు వారి పూర్వీకుల ఇంటిని కాల్చివేశారు. అక్కడ తీవ్రవాదం, హింస ఎంత ఎక్కువగా ఉందంటే వారి కుటుంబం తమ పూర్వీకుల భూమిని వదలి పెట్టాల్సి వచ్చింది. ప్రతికూల వాతావరణం నుండి అతడు బయటపడి తన విజయ గాథను తానే రాసుకున్నాడు. ఇవాళ అతడు కేవలం జమ్ము కశ్మీర్ ప్రాంతంలోనే కాక యావత్ దేశంలోని యువతకూ ప్రేరణాత్మక ఉదాహరణగా నిలిచాడు. పరిస్థితులు ఎంత ప్రతికూలంగా ఉన్నా సానుకూల దృక్పథంతో నిరాశా మేఘాలను ఛేధించవచ్చని అంజుమ్ నిరూపించాడు.

☞ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలలో పరిశుభ్రత పాటించేందుకు పి.విజయన్ అనే ఒక పోలీస్ ఆఫీసర్ 'పుణ్యం పూంగవనమ్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ కార్యక్రమంలో భాగంగా

పరిశుభ్రత పట్ల ప్రచారాన్ని మొదలుపెట్టాడు. అక్కడికి వచ్చే యాత్రికులు పరిశుభ్రత కోసం ఏదో ఒక శారీరక శ్రమ చస్తే గానీ వారి యాత్ర పూర్తవ్వని విధంగా సాంప్రదాయాన్ని ప్రారంభించారు. ప్రతి యాత్రికుడు భగవంతుడి పూజలో భాగంగానే ఎంతో కొంత సమయాన్ని పరిశుభ్రత కోసం కేటాయిస్తారు. ఎంతటి ప్రముఖులైనా, ఎంత పెద్ద అధికారి అయినా, ఎంతటి ధనికుడైనా, ప్రతి ఒక్కరూ ఒక సామాన్య యాత్రికుడిలా ఈ 'పుణ్యం పూంగవనమ్' అనే కార్యక్రమంలో భాగమై పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న తరువాతే ముందుకు వెళ్తారు.

☞ పట్టణ ప్రాంతాలలో సాధించిన పరిశుభ్రత స్థాయిని అంచనా వేసేందుకు జనవరి 4 నుండి మార్చి 10 వరకు 'క్లీన్ సర్వే 2018' నిర్వహించనున్నారు. సుమారు నాలుగు వేలకు పైగా నగరాలలో ఈ స్వచ్ఛ్ సర్వేక్షణ్ జరుగుతుంది. నగరాలను బహిరంగ మల మూత్రాదుల విసర్జన రహితంగా చేయడానికి, వ్యర్థాలను సేకరించడానికి, చెత్తను సేకరించి తీసుకువెళ్ళడానికి జరిగే రవాణా ఏర్పాట్లు, శాస్త్రీయంగా చెత్తను శుద్ధి చేయడం, అలవాట్లలో మార్పుల కోసం జరుగుతున్న ప్రయత్నాలు, సామర్థ్య నిర్మాణానికి, పరిశుభ్రత కోసం జరుగుతున్న నూతన ప్రయత్నాలూ, ఈ పని కోసం ప్రజల భాగస్వామ్యం మొదలైనవన్నీ ఈ సర్వేలో అంచనా వేస్తారు. ఈ సర్వేలో ప్రతి పౌరుడు ఉత్సాహంతో పాల్గొనాలని నా విన్నపం.

☞ ముస్లిం మహిళ 'మెహ్రమ్' లేదా సంరక్షకుడు లేకుండా హజ్ యాత్ర చేయడానికి వీలు లేదు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు అవుతున్నా ఈ నిషేధం అమలవుతోంది. దశాబ్దాలుగా ముస్లిం మహిళలకు అన్యాయం జరుగుతోంది కానీ ఏ చర్చలూ జరగట్లేదు. ఎన్నో ఇస్లాం దేశాలలో ఈ నియమం లేదు. కానీ భారతదేశంలోని ముస్లిం మహిళలకు ఈ అధికారం లేదు. మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 70 ఏళ్ల నుండీ వస్తున్న ఈ సాంప్రదాయాన్ని తిరగరాస్తూ ముస్లిం మహిళలపై ఉన్న ఈ నిషేధాన్ని ఎత్తేసింది. ఇవాళ ముస్లిం మహిళలు ఏ సంరక్షకుడి తోడూ లేకుండా హజ్ యాత్ర చేయవచ్చు. ఒంటరిగా హజ్ యాత్ర చేయాలనుకుని ధరఖాస్తు చేసుకున్న మహిళలందరికీ అనుమతిని ఇవ్వాల్సిందిగా మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సూచించాను. సాధారణంగా హజ్ యాత్రికులకు లాటరీ పద్ధతి ద్వారా అనుమతి ఇస్తారు. కానీ ఒంటరి మహిళలను ఈ లాటరీ పద్ధతి నుండి దూరంగా ఉంచాలన్నది నా అభిప్రాయం. ఒక ప్రత్యేక పర్గంగా వారికి అవకాశాన్ని ఇవ్వాలి. భారతదేశ అభివృద్ధి ప్రయాణం మన నారీ శక్తి ద్వారా, వారి ప్రతిభ కారణంగా ముందుకు నడిచిందని, వారి ప్రతిభపై ఆధారపడి ఇంకా ముందుకు నడుస్తుందని నా ధృఢ విశ్వాసం, నా నమ్మకం.

☞ 2018లో జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవానికి మొత్తం పది ఆసియాన్ సభ్య దేశాల నేతలూ ముఖ్య అతిథులుగా వస్తున్నారు. జనవరి 26న ఈ పది ఆసియాన్ దేశాల మహా నేతలు మన దేశంలో ఒక వేదికపై ఏకమవడం మన భారతీయులందరికీ గర్వించదగిన విషయం.

**–జనసందేశ్ ప్రతినిధి**



మిషన్ భగీరథ కోసం రోడ్డు తవ్వి మరమ్మత్తులు నిర్వహించకపోవడంపై ధర్నా నిర్వహించిన బిజెపి కొత్తగూడెం అధ్యక్షుడు యెర్రా కామేష్ తదితరులు



1971 యుద్ధంలో పాకిస్థాన్‌పై భారత్ గెలుపు సందర్భాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 16న హైదరాబాద్ గోషామహల్‌లో సైనికులకు వందనం సమర్పించిన బిజెపి నాయకులు



డిసెంబర్ 24న మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో ఎస్టీ మోర్చా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఎస్టీ మోర్చా జాతీయ అధ్యక్షుడు రాంవిచార్ మేటల్, డా॥ కె.లక్ష్మన్, పి.మురలీధర్ రావు, ఎన్.రాంచందర్ రావు, పేరాల శేఖర్ రావు, ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, బిక్కూ నాయక్ తదితరులు



రాష్ట్ర పార్టీ కార్యాలయంలో డిసెంబర్ 30న ఏర్పాటు చేసిన బిజెపి నూతన సంవత్సర డైరీ–2018 ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్



కిరీటాన్ని ధరించే శిరస్సు సుఖానికి దూరమవుతుంది. – షేక్స్పియర్

Declaration No. K1852/SB/81/2005


R.N.I. No.52751/91, Postal Regd. No.H-HD-GPO/018/2018-2020
Date of Publication : 04-01-2018
Date of Posting : 08-01-2018



డిసెంబర్ 20న జరిగిన బిజెపి పార్లమెంటరీ సమావేశంలో




నోయిడా బహిరంగ సభలో ప్రధాని మోదీ, యూపీ సీఎం యోగీ



సద్భావన కార్యక్రమంలో మోదీని కలిసిన శ్రీనగర్ విద్యార్థినులు

Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU** on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan, opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.